VISALAANDHRA Phone 6375, ఉదయం * * Regd No. H. 201

విశాలాంధ్ర

702405

సంపుటి 16, సంచిక 193] విజయవాడ 5—10—1966 బుధవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

గుణము పొడుపు
లక్షలాదులు సుపయోగించు
ఐదారణము పాకెట్టు తీపు ఉమ్ము
సంజీవ్ గూడు పంట్లపొడి
I.D.L. ఔషధయుక్తమైనది: పంట్లనంకటములను అణచును
నమ్మకమైన అయుర్వేద ఔషధములు
ఆల్‌మంట్రేక్ సరముల బలవృద్ధికారక్
తుజోలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రుంగామలక తైలము
సోల్ పబ్లిషర్స్: యునైటెడ్ కళ్ళ సర్కిల్, పదరాసు. హైదరాబాద్, విజయవాడ, లంబాబు.
మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా?

సూర్యాపేటలో అధికధరలకు నిరసనగా వేయిమందితో ప్రదర్శన

బియ్యం, జొన్నలు సరసమైన ధరలకు అమ్మించాలని డిమాండ్

వర్షాభావ ప్రాంతాలలో రెమిషన్ ఇవ్వాలని విజ్ఞప్తి

సూర్యాపేట, అక్టోబరు 4

అధికధరలకు నిరసనగా నల్లగొండజిల్లా సూర్యాపేటలో నిన్న వేయిమంది శ్రమజీవులు పెద్ద ప్రదర్శన జరిపారు. ప్రదర్శకులలో మోటారు కార్మికులు, రిక్షా కార్మికులు, చాలామంది స్త్రీలు ఉన్నారు.

బియ్యం, జొన్నలు, సజ్జలు సరసమైన ధరలకు అమ్మించాలనీ, వర్షాభావం యేర్పడిన ప్రాంతాల్లో శిస్తు రెమిషన్ యివ్వాలనీ, ఆహార వ్యాపారాన్ని జాతీయం చేయాలనే కోర్కెలతో ప్రదర్శకులు ఒక మెమొరాండాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు.

కాసన సమ్మేళనం శ్రీ బి. ధర్మభిక్షం, శ్రీ జి.పిచ్చిరెడ్డి, గాలిపిరయ్య శ్రీ కృష్ణయ్య మొదలైన కమ్యూనిస్టు నాయకులు, కార్మిక సంఘాల కార్యకర్తలు ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పిలుపును అనుసరించి ఈప్రదర్శన జరిపారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీవారి అడ్డుపుల్ల

ఈ ప్రదర్శన జరగకుండా చేయాలని, స్థానిక మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారు పథక ప్రయత్నం చేశారు.

విజయవాడలో ఆహార సమస్యపై పికెటింగ్ నేడే

కార్మికపురం నుండి మొదటి దళం

విజయవాడ, అక్టోబరు 4

కిలో బియ్యం 67 పైసలకు అమ్మించాలని, ఈ సమస్యపై జరుగుతున్న నిరాహార దీక్షకు బలపరుస్తూ రేపు ఉదయం సబ్‌కలెక్టరు కార్యాలయంవద్ద కార్మికపురానికి చెందిన కొంతమంది స్త్రీ-పురుషుల ప్రథమ దళం శాంతియుత పికెటింగ్ జరుపుతుంది.

ఈ పికెటింగు పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన జరుగనున్నది. (వి. వి.)

వివిధ పేటల కార్మికుల ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 3

కిలో బియ్యాన్ని 67 పైసలకు అమ్మించాలని, ఆ సమస్యపై కమ్యూనిస్టు నాయకుల నిరాహారదీక్షకు బలపరుస్తూ నేటిమధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4-30 గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంవద్ద వివిధ పేటలకు చెందిన స్త్రీ, పురుషులు ప్రదర్శనలు జరిపారు.

కస్తూరిబాయిపేట నుండి రిక్షా కార్మికులు 50 మంది, హోటల్ వర్కర్సు యూనియన్ నాయకత్వాన 100 మంది, సూర్యారావుపేట కార్మికులు, యువకులు 100 మంది, భాస్కరరావుపేట నుండి 50 మంది మహిళలు, సీతారామపురం నుండి 25 మంది మహిళలు, కార్మికపురం నుండి 100 మంది మహిళలు వచ్చి ఈ ప్రదర్శనలు జరిపారు.

ఈ సమస్యపై సబ్ కలెక్టరు, ప్రదర్శకుల తరపున కొంతమంది ప్రతినిధులతో చర్చించారు.

కార్మికపురం మహిళా ప్రదర్శకులు ఆయనతో చెప్పాలని కోరగా, మొదట యిద్దరిని లోనికి రమ్మన్నారు. సబ్‌కలెక్టరుగారు అందరికీ కనబడాలని బయటకు రావాలని మహిళా ప్రదర్శకులు మార్మోగేలా అరగంటకు పైగా నినాదాలు చేశారు.

గత్యంతరం లేక సబ్‌కలెక్టరు బయటకు వచ్చి. ఈ సమస్యను సామంతతో పరిశీలిస్తున్నామని. 4 వ తేదీన జిల్లా కలెక్టరు వస్తున్నారని. ఆయనతో చర్చించిన మీదట ఏదైనా నిర్ణయం చేయగలనని ఆయన చెప్పారు.

ఆదిత్యపూర్ ప్రాంతీయ సాంకేతిక కళాశాల విద్యార్థుల సమ్మె

జమ్‌షెడ్‌పూర్, అక్టోబరు 3

జమ్‌షెడ్‌పూర్‌కు సమీపంలోని ఆదిత్యపూర్ ప్రాంతీయ సాంకేతిక కళాశాలలోని 1300 మంది విద్యార్థులు నేటి నుండి సమ్మె ప్రారంభించారు.

కళాశాల ప్రిన్సిపాల్‌ను బరతరఫ్ చేయాలని, ముగ్గురు విద్యార్థులను కళాశాలనుండి బహిష్కరిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

తమ కోర్కెలను వెంటనే అంగీకరించకపోతే అక్టోబరు 3 నుండి సమ్మెప్రారంభించగలమని, సెప్టెంబరు 27 ననే విద్యార్థి యూనియన్ కళాశాల అధికారులకు నోటీసు జారీచేసింది.

విద్యార్థులను కళాశాలనుండి బహిష్కరిస్తూ జారీచేసిన ఉత్తర్వులు అమలులో ఉన్నంతకాలం, సమ్మె కొనసాగుతూనే ఉంటుందని విద్యార్థి యూనియన్ ప్రతినిధిఒకరుండేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈకళాశాల నిర్వాహక మండలికి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహే అధ్యక్షులుగా వున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాంచీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌కు, కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లాకు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి, యే పరిస్థితుల్లో తాము సమ్మెకు దిగవలసి వచ్చిందో వివరిస్తూ విద్యార్థి యూనియన్ టెలిగ్రాములు పంపింది.

వియత్నామ్‌కు సోవియట్ ఇతోధిక సైనిక, ఆర్థిక సహాయం

రెండు దేశాలమధ్య ఒడంబడిక

మాస్కో, అక్టోబర్ 3

ఈ ఒడంబడికపై సంతకంచేస్తూ, సోవియట్‌పై అమెరికా దాడిని ప్రతిఘటించేందుకు సోవియట్ యూనియన్ తమకిచ్చే సహాయానికి మరింత సహాయం చేయడానికి ప్రతిన బూనింది.

సైనిక, ఆర్థిక సహాయాలను చేయడానికి సోవియట్ యూనియన్ నిశ్చయించింది

సోవియట్ యూనియన్ ఉత్తర వియత్నామ్‌ల మధ్య రహస్యమైన ఒక ఒడంబడిక జరిగింది. ఉత్తర వియత్నాం ఉప ప్రధాని కీలక విద్యార్థి మరణించడం తర్వాత బీహార్ రాష్ట్రమంతటా ఉద్రిక్తత కలగడంపై రాష్ట్రశాసనసభలో యస్.యస్.పి. సభ్యుడు రామానంద తివారీ ప్రస్తావించారు.

గయా, ఆగ్రాల్లో ఉద్రిక్త పరిస్థితిగా వున్నట్లు తనకు సమాచారం అందుతున్నదని శ్రీ తివారీ చెప్పారు.

ఆందోళన రాష్ట్రమంతటా వ్యాప్తి

లక్నో, అక్టోబరు 3

గత 5 రోజులుగా లక్నోలో సాగుతున్న విద్యార్థి ఆందోళనోద్యమం ఉత్తర ప్రదేశ్‌లోని పెక్కు ప్రాంతాలకు వ్యాపించినట్లు వార్తలు వస్తున్నాయి.

కాన్పూరు, అలహాబాద్, గోరఖ్‌పూర్‌లకు విద్యార్థి ఆందోళన పోలాలం వ్యాపించింది.

లక్నో విశ్వ విద్యాలయ విద్యార్థుల కోర్కెలను అంగీకరించి అక్కడి పరిస్థితి ఒక నెలరోజుల లోపు చక్కదిద్దకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగగలమని అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు హెచ్చరించారు.

లక్నోలో అరెస్టయిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, న్యాయబద్ధ వృత్తిచేపట్టేముందు లా విద్యార్థులు ప్రత్యేక పరీక్షకు హాజరు కావాలనే నిబంధనను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఇలాపుండగా, తగినంతమంది అధ్యా

(మిగతా 5వ పేజీలో)

కాన్పూరు విద్యార్థులపై పోలీసు కాల్పులు

ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో పలుచోట్ల విద్యార్థులపై పోలీసుల హింసాకాండ

కాన్పూరు, అక్టోబరు 4

కాన్పూరులో విద్యార్థుల ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరపగా ఒకరికి గాయాలు తగిలాయి విద్యార్థులు ఒక బస్సుకు నిప్పంటించారని అధికారులు అంటున్నారు. లక్నో విద్యార్థుల ఆందోళనపట్ల సానుభూతిగా కాన్పూరులో విద్యార్థులు జరుపుతున్న ఆందోళన సందర్భంలో ఈ ఘటనలు జరిగాయి.

గ్వాలియర్‌లో విద్యార్థుల ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరపగా ఒకరికి గాయాలు తగిలాయి విద్యార్థులు ఒక బస్సుకు నిప్పంటించారని అధికారులు అంటున్నారు. లక్నో విద్యార్థుల ఆందోళనపట్ల సానుభూతిగా కాన్పూరులో విద్యార్థులు జరుపుతున్న ఆందోళన సందర్భంలో ఈ ఘటనలు జరిగాయి.

గ్వాలియర్‌లో విద్యార్థుల ఊరేగింపుపై అంతరాయంగా పోలీసులు లాఠీఛార్జి చేశారు. విద్యార్థులు రాళ్ళు విసిరారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

62 మంది అరెస్టు

ఇంతవరకు పోలీసులు 62 మందిని అరెస్టు చేశారు.

నవాబ్ గంజ్ పోలీసుస్టేషన్‌మీద, 600 మంది విద్యార్థులు దాడిచేశారని ఆరోపిస్తూ పోలీసులు అందువల్ల కాల్పులు జరపవలసి వచ్చిందంటూ చెబుతున్నారు. ఫలితంగా ఒకరు గాయపడ్డారు.

కాన్పూర్ లో దుకాణాల మూత

ఉదయాన, పి. పి. యస్. కాలేజి వద్ద దాదాపు వెయ్యిమంది విద్యార్థులు, ఆ కాలేజీ ప్రిన్సిపాల్, అంత్యక్రియలలో పాల్గొన దానికి గుమిగూడారు. పోలీసులు కళాశాల లోనికి ప్రవేశించడంలో ప్రిన్సిపాల్ శ్రీ నిన్హా నిన్న మరణించారు.

కాన్పూరులో అనేక దుకాణాలు మూసివేశారు. శ్రీ నిన్హా స్మారకగా నూడకంగా కళాశాలలు గూడా మూసివేశారు.

విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

బారియిల్లీలో ఉద్రిక్తత

బారియిల్లీ, అక్టోబరు 4

విద్యార్థులతోసహా అనేకమంది ప్రజలపై నిన్న పోలీసులు యిక్కడ బాష్పవాయు ప్రయోగం చేశారు.

అంతకుముందు పోలీసులకు విద్యార్థులకు సంఘర్షణ జరిగింది, మొత్తం 15 మంది యితరులలో 11 మంది విద్యార్థులు గాయపడ్డారని, పౌర హాస్పటల్ అధికారులు చెప్పారు. తాత్కాలిక మేజిస్ట్రేట్ శ్రీ ఆరోరా గాయపడ్డారని పోలీసుల కథనం.

అంతకుముందు ప్రభుత్వానికి చెందిన ఒక బస్సు, యింకొక ట్రాక్టరును, ఒక జీపును విద్యార్థులు తగులపెట్టారని పోలీసుల కథనం.

విద్యార్థులు పోలీస్ స్టేషనుపై దాడి చేసి కిటికీ గ్లాసులను బద్దలు చేశారని సామాన్య నాశనం చేశారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

144 సెక్షన్ విధింపు

బారియిల్లీలో 144 సెక్షన్ విధించారు. అన్ని సినిమా హాళ్ళు మూసివేశారు, మార్కెట్టు గూడా మూసివేశారు. పోలీసు దళాలు గస్తీలు జరుపుతున్నారు.

మూడు రోజులపాటు, మూసివేసినస్థానిక కళాశాలలను తెరవవలసినదిగా 2వేల మంది విద్యార్థులు, జిల్లా మేజిస్ట్రేటు, నివాస గృహానికి వెళ్ళి విజ్ఞప్తి చేశారని, అందుకు ఆయన అంగీకరించక పోవడంతో విద్యార్థులు ప్రదర్శనలు జరుపగా, పోలీసులు యీ లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం జరిపారని తెలుస్తున్నది.

ముజాఫర్‌పూర్ జిల్లా అంతటా నిషేధాజ్ఞలు

ముజాఫర్‌పూర్, అక్టోబరు 4

ముజాఫర్‌పూర్‌జిల్లా అంతటాబహిరంగసభలు ఊరేగింపులమీద జిల్లా మేజిస్ట్రేట్ 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు విధించారు. బీహార్ యూనివర్శిటీకి చెందిన అన్ని అనుబంధకళాశాలలను అక్టోబరు 8 వరకు మూసివేశారు.

పాట్నాలో కాలేజీలు "బంద్"

పాట్నా, అక్టోబరు 4

సెప్టెంబరు 30 న సమస్తిపూర్‌లో జరిగిన పోలీసు కాల్పులను నిరసనగా, విద్యార్థులు నేడిక్కడ ప్రదర్శన జరిపారు.

పాట్నా అన్ని కళాశాలలలోనూ ఒక్క విద్యార్థి లేకుండా బయటకు వచ్చేశారు.

సమస్తిపూర్‌లో జరిగిన పోలీసు కాల్పులలో ఒక విద్యార్థి మరణించడం తర్వాత బీహార్ రాష్ట్రమంతటా ఉద్రిక్తత కలగడంపై రాష్ట్రశాసనసభలో యస్.యస్.పి. సభ్యుడు రామానంద తివారీ ప్రస్తావించారు.

గయా, ఆగ్రాల్లో ఉద్రిక్త పరిస్థితిగా వున్నట్లు తనకు సమాచారం అందుతున్నదని శ్రీ తివారీ చెప్పారు.

విద్యార్థులను రెచ్చగొట్టే పోలీసు చర్యలు

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సుధాకరరెడ్డి ఖండన

హైదరాబాద్, అక్టోబరు 4

కాన్పూరులో విద్యార్థులపై పోలీసులు జరుపుతున్న పైశాచికకాండను ఖండిస్తూ అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుధాకరరెడ్డి నేడొక ప్రకటన విడుదల చేశారు.

శ్రీ సుధాకరరెడ్డి ప్రకటనలో యీ క్రింద విధంగా తెలియ చేస్తున్నారు:

కాన్పూరులో విద్యార్థులపై పోలీసులు జరుపుతున్న పైశాచికకాండ పరాకాష్ఠ సంఘటనకు నిదర్శనం. పథకం ప్రకారం ఒక్కసారిగా విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి జరిపారు. పోలీసుల దాడికి దిగ్భ్రాంతి చెంది, కళాశాల ప్రిన్సిపాల్ మరణించారు. పోలీసుల అమానుష పాశవిక దర్శనం యింతకంటే నిదర్శన అవసరంలేదు.

కాలేజీ ప్రాంగణమును, కొంతమంది విద్యార్థులను అరెస్టు చేయడం పరిస్థితిని విషమింపజేసినదే గాని, మూడు రోజుల క్రిందట, పోలీసుల ముఖ్యద్వారాన్ని పగులగొట్టి, కొన్నివందలమంది విద్యార్థులను అరెస్టుచేసిన విశ్వవిద్యాలయతరగతులపోలీసు రాజ్యాన్ని స్థాపించాయి. లక్నో విద్యార్థులు, పురవీధుల గుండా జరిపిన, శాంతియుత సౌన్నప్రదర్శన ఈ సమస్యపట్ల ప్రభుత్వము తీసుకు యిస్తున్నారో, అదే తాత్కాలం. పోలీసులు, ప్రభుత్వ, ప్రకటనలు

(మిగతా 5 వ పేజీలో)

ఆంధ్ర ప్రదేశ్ "బంద్" సన్నాహాలు:

ప్రజాకార్యాచరణసంఘ కార్యక్రమం మార్పు

హైదరాబాద్, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్ ప్రజా కార్యాచరణ సంఘ సంయుక్త సమావేశకర్తలు, శ్రీయుతులు, యన్. రాజశేఖరరెడ్డి, యన్. ప్రసాదరావు, తుమ్మల చౌదరి దీనిపుడు ప్రకటనయిస్తున్నారు:

ప్రజా కార్యాచరణ సంఘంలో వున్న సభ్యులకు సౌకర్యం కలిగించడానికి వీలుగా, ప్రజా కార్యాచరణ సంఘ సమావేశం ఈ నెల 8 నుండి 10 వ తేదీకి మారింది.

(మిగతా 5వ పేజీలో)

వైస్‌ఛాన్సలర్ ప్రమేయం లేకుండా విద్యాసంస్థలమూత

శ్రీ కొఠారి నిరసన

న్యూఢిల్లీ, అక్టోబరు 4

వైస్‌ఛాన్సలర్‌తో యెలాంటి సంప్రతింపులు జరుపకుండానే విద్యాసంస్థలను మూసివేయడం పట్ల యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డా॥ డి. యస్. కొఠారి నిన్న హోం మంత్రి నందాను కలుసుకొని తన నిరసనను తెలియచేశారు.

విద్యార్థులలో క్రమశిక్షణలేమన్న విషయం శాంతిభద్రతల సమస్యవారని, దానిని విద్యావేత్తలు పరిష్కరించాలని ఆయన చెప్పారని భావించబడుతున్నది

ఈనెల 8న యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో, విద్యార్థుల ఆందోళనను గురించి చర్చించబడుతుంది.

భద్రతా సమితి వాయిదా

ఐ.రా.స. (న్యూయార్క్) అక్టోబరు 3

భద్రతా సంఘం నేడు వాయిదా పడింది. సోవియట్ ప్రతినిధి రాంగో చేసిన ప్రతిపాదన మరునటి సమావేశంలో చర్చించడానికి భద్రతా సమితి వాయిదా వేసింది.

రిక్రెంచిమెంటుపై సత్యాగ్రహం

సీలేరుప్రాజెక్టు కార్మికులచే

విజయవాడ, అక్టోబరు 2

ఎగువ సీలేరు ప్రాజెక్టు మేనేజిమెంటు ప్రాజెక్టులో పనిచేస్తున్న నిమ్నవర్గాన్ని అన్యాయంగా రిక్రెంచిచేస్తున్నందుకు నిరసనగా అక్టోబరు 1 న ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి పరిషత్ సంఘం, సీలేరు ప్రాంతి మూకుమ్మడిగా సత్యాగ్రహం చేసింది.

కాత్మండూలో భారత ప్రధాని

కాత్మండూ, అక్టోబరు 4

ప్రధాని ఇందిరాగాంధి నేడిక్కడికి వచ్చారు. ఆమె నేపాల్లో మూడు రోజుల పాటు వుంటారు.

ఆమెకు విమానాశ్రయంలో నేపాలమంత్రి మండల అధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపా స్వాగతం చెప్పారు.

తమ దేశం సందర్శించడంపట్ల రాజా మహేంద్ర శ్రీమతి ఇందిరాగాంధీని ఆహ్వానించారు. ఆమె ప్రధాని అయిన తరువాత నేపాల్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి.

విమానాశ్రయం వద్ద చాలామంది ఉన్నతాధికారులు ప్రజలూ భారత ప్రధానికి హృదయ పూర్వకమైన స్వాగతం ఇచ్చారు.

సైనిక వందనం స్వీకరించిన అనంతరం శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ తపా, ఆయన సతీమణితో కలిసి ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్ళారు.

భారత ప్రధానికి సంబంధించి నేపాల్ దిన పత్రికలనేకం ప్రధానికి స్వాగతం చెప్పుతూ సంపాదకీయం వ్రాశాయి. ఉభయ దేశాలమధ్య స్నేహానికి శ్రీమతి ఇందిరాగాంధీకి తోడుగా చేయగలదని వ్రాశాయి ఈ సందర్భంలో దిన పత్రికలు ప్రత్యేక సంచికలు ప్రచురించాయి.

ముజాఫర్‌పూర్‌లో విద్యార్థులపై బాష్పవాయువు

ముజాఫర్‌పూర్, అక్టోబరు 3

144 సెక్షన్‌క్రింద అక్టోబరు 1 నుండి జారీచేయబడిన నిషేధాజ్ఞను ఉల్లంఘిస్తూ ఊరేగింపు జరుప ప్రయత్నించిన విద్యార్థులపై నేడిక్కడ పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఈ సంఘర్షణ జరిగిన మర్నాణ్ణుల్లో, విద్యార్థులు రాళ్ళురువ్వి పోలీస్ సూపరింటెండెంట్‌ను, మేజిస్ట్రేటును, ఇంకా పలువురు పోలీసు అధికారులను గాయపరచినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు.

అంతకుముందు విద్యార్థులు పారిశ్రామిక శిక్షణ విద్యాసంస్థపై దాడిచేసి, గేట్లను పగులగొట్టారని అధికారులు చెప్తున్నారు.

స్థానిక కళాశాలలకు చెందిన విద్యార్థులు రెండు వేలమంది రాజు కమల్ సింగ్ కళాశాల ఆవరణలో సమావేశమై, సమస్తిపూర్‌లో సెప్టెంబరు 30 న పోలీసులు విద్యార్థులపై కాల్పులు జరపటాన్ని ఖండిస్తూ తీర్మానించారు.

ఆతర్వాత విద్యార్థులు పెద్ద బజారునుండి ఊరేగింపు తీసేందుకు ప్రయత్నించారు. ఊరేగింపు జరపవద్దని హెచ్చరిస్తూ, మేజిస్ట్రేటు అనుమతితో పోలీసు అధికారులు విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించి విద్యార్థులను చెదరగొట్టారు.

నగరంలో పలు ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

మరి చెప్పుకొంటున్నారు.

రాష్ట్రపతి శుభాకాంక్షలు

ఈ సందర్భంలో ఆ నూతన రాజ్య ప్రజలకు తమ శుభాకాంక్షలు తెలుపుతూ, భారత రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ, నేడు ఆ రాజ్యాధిపతికి ఒక సందేశం పంపారు.

భారత లేదా నేపాల్ మధ్య మైత్రీ పూర్వకమైన సన్నిహిత సంబంధాలు నెలకొనగలవనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీగారు నేపాల్ ప్రధానికి లాంటిదే మరో సందేశం పంపారు.

రష్యా సహాయంతో 15 భారీ యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలు

న్యూఢిల్లీలో సంభాషణలు పూర్తి: అక్టోబరు మూడవ వారంలో ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబరు 4

సోవియట్ సహాయంతో ప్రభుత్వ రంగంలో 15 భారీ యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పే విషయమై భారత-సోవియట్ అధికారుల మధ్య సంప్రదింపులు పూర్తి అయినాయి. అక్టోబరు మూడవ వారంలో ఈ విషయమై ఇక్కడ ఒప్పందంపై సంతకాలు జరుగనున్నాయి.

ఈ వ్యవసాయ క్షేత్రాలను అవసరమైన యంత్రాలను, ఇతర పరికరాలను సోవియట్ సరఫరా చేస్తుంది.

ఇందులో అయిదు ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను యంత్రాలన్నింటినీ సోవియట్ బహుమతిగా యిస్తుంది. మిగిలిన వాటికి కావలసిన యంత్రాలను సాధారణ వాణిజ్య షరతుల క్రింద భారతదేశం కొనుగోలు చేస్తుంది.

బెహ్రాన్‌లో నెలకొల్పిన ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల వంటివి ప్రతీ రాష్ట్రంలోను ఒక్కొక్కటి నెలకొల్పాలని భారత ప్రభుత్వం లోగడ నిశ్చయించింది. ఈ వ్యవసాయక్షేత్రాలను కాపాడిన యంత్రాలను సరఫరాచేసే విషయమై భారత ప్రధాని మంత్రి ఇటీవల సోవియట్ సందర్శించినప్పుడు చర్చలు జరిపారు.

సోవియట్ సహాయంతో మూడో, నాలుగో నెలకొల్పిన ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం ఎంతో ప్రయోజనకరంగా ఉన్న విషయం విదితమే.

మరో స్వతంత్రదేశం లెసోథో అవతరణ

ఆఫ్రికాలో

లెసోథో, అక్టోబర్ 4

బ్రిటిష్ వలసగా ఉన్న బసూటోలాండ్ నేడు స్వతంత్ర రాజ్యంగా అవతరించింది.

రాత్రి 12 గంటల ఒక నిమిషానికి నూతన దేశావతరణ జరిగింది. యూనియన్ జాక్‌స్థానే స్వతంత్ర పతాక ఎగిరింది వాద్యసంగీత, నృత్యాలు, పాటలతో మేళాలు జరిగాయి. గతశతాబ్దంలో ఇక్కడ బ్రిటిష్‌వారు యూనియన్ జాక్ పతాకం ఎగురుటా వచ్చింది.

మసేరూ నగరంలోని క్రీడా రంగస్థలంలో జరిగిన ఉత్సవాలకు బ్రిటన్ తరపున ఎలిజబెత్‌రాణి బంధువు మరియాబెలిగా హోదా రచ్చారు. 43 దేశాల ప్రతినిధులు ఉత్సవానికి హాజరయ్యారు.

ఇటీవలనే బెచువానా లాండ్ స్వతంత్రమయి బోట్స్వానాగా మారిన విషయం పాఠకులకు విదితం.

దీనితో ఆఫ్రికాలో బ్రిటిష్ సామ్రాజ్యం తగ్గిపోయింది. ఇప్పుడిక స్వాజీలాండ్, రొడీషియాలు మాత్రమే ఉన్నాయి. రొడీషియాలో శ్వేతజాతి అధికారులు తాము "స్వతంత్రం"గా

ఆహార సమస్యపై తంజావూర్ "బంద్"

అఖిలపక్షకమిటీ ఆధ్వర్యాన పూర్తి హర్తాళ్

తంజావూరు, అక్టోబరు 4

తంజావూరు జిల్లాలో ఆహార సమస్యకు నిరసనగా అఖిలపక్ష కమిటీ నిర్వహించిన హర్తాళ్ నేడు శాంతియుతంగా జరిగింది.

దుకాణాలు, హోటళ్ళు, మూసివేశారు.

ఉద్యోగ వ్యాపారాలు, 31 కేంద్రాలలో ప్రతిపక్ష పార్టీల సమేతం 415 మంది పనిచేస్తూ నేడు జరుపుతున్న నిరాహారదీక్ష యీ నాటికి 10 రోజులు పూర్తయింది

తంజావూరులో నిరాహారదీక్ష జరుపుతున్న 11 మంది ఉపాధ్యాయులు, ఆరుగురు విద్యార్థులు ఆరోగ్యం క్షీణించడం వలన, ఆదివారం నాడు వారిని ఆస్పత్రికి తరలించారు. వారి ఆరోగ్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని వైద్యులు తెలియజేశారు.

ఆహార సమస్యపై ప్రతిపక్షాల ఐక్యకార్యాచరణ

తిరుచిరాపల్లిలో అక్టోబరు 9 న గొప్ప ఊరేగింపు

తిరుచిరాపల్లి, అక్టోబరు 3

ఆహార సమస్యపరిష్కారాన్ని నిరసిస్తూ ఆరోపిస్తూ ఈ నెల 9 వ తేదీన జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ఒక పెద్ద ఊరేగింపు జరిపేందుకు నేడిక్కడ కమ్యూనిస్టు, మార్క్సిస్టు కమ్యూనిస్టు, ద్రవిడ మున్నేత్ర కజగం, ముస్లిం లీగ్, తమిళ అరసుకజగం, స్వతంత్రపార్టీల ప్రతినిధులు సమావేశమై నిర్ణయించుకున్నారు.

ప్రతిపక్షాల ఆధ్వర్యాన ఈ ఊరేగింపును జరుపుటంగా నిర్వహించేందుకు నేడే సమావేశంలో వివిధపార్టీల ప్రతినిధులు ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

ఈ నెల 27, 28 న ప్రధాని-అజ్ఞాతనాగా నాయకుల చర్చలు?

న్యూఢిల్లీ, అక్టోబరు 4

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, అజ్ఞాత నాగా నాయకుల మధ్య మూడవసారి, చర్చలు యీ నెల 27, 28 తేదీలలో జరుగవచ్చునని తెలుస్తున్నది.

నాగాలాండ్‌లో మరో రెండు నెలలు పోరాట విరమణ

న్యూఢిల్లీ, అక్టోబరు 4

నాగాలాండ్‌లో పోరాట విరమణ అక్టోబరు 15 నుండి మరో రెండు నెలలు పొడిగించడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది, రహస్య నాగా నాయకుల సూచనపై భారత ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది.

విశాలాంధ్ర

విద్యార్థిలోకంలో అసంతృప్తి జ్వాలలు

కాన్పూరులో విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగం.

దర్భాంగాలో విద్యార్థులపై పోలీసు కాల్పులు.

సాగర్ విశ్వ విద్యాలయం నిరవధికంగా మూసివేయడానికి నిర్ణయం.

ఇవన్నీ ఈరోజు దిన పత్రికలోని శీర్షికలు. ఇలాగే విద్యార్థిలోకంలో ప్రజ్వరిల్లుతున్న అసంతృప్తి జ్వాలలను గురించి, వాటిని అణచివేయడానికి ప్రభుత్వం అనుసరించుతున్న హింసాకాండను గురించి ప్రతిరోజు వార్తలు వింటున్నాం.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌లాంటి ప్రముఖ విద్యావేత్త విద్యార్థులలో వ్యాపించిన అశాంతిని చూసి అలజడిచెందారు; "శిక్షణా రాహిత్యంగా" నిందించారు. హోంశాఖామంత్రి శ్రీ నందా కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ "ఈఅశాంతిని నివారించలేకపోతే విద్యార్థులే గాక సర్వులూ విషాదాన్ని భరించవలసి వస్తుందని" బెదిరించారు.

భారతదేశం నేడు అన్ని రంగాలలో ఎదుర్కొంటున్న సంక్షోభం వలెనే, విద్యారంగంలో కూడ అత్యంత క్లిష్టసమస్యను ఎదుర్కోవలసి వస్తున్నది. స్వాతంత్ర్య సముపార్జనానంతరం పద్దెనిమిదేళ్లు గడచిపోయినా, మనకు ఇంతవరకు సుస్థిరమైన జాతీయ విద్యావిధానం రూపొందలేదు. బ్రిటిష్ పాలనలో సామ్రాజ్యవాదుల స్వప్రయోజనాలకోసం ఏర్పడిన బానిస విద్యావిధానంలో మార్పు తేవడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి; మరెన్నో జరుగుతున్నాయి. వాటివల్ల తమ భవిష్యత్తు ఏమిటో బోధపడని అనిశ్చిత పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. అంతేగాని భావిజీవితం యెడల దేశాభ్యుదయం యెడల వారికి విశ్వాసం కలగడంలేదు.

హైస్కూలు, కాలేజీ విద్యాబోధన విషయంలో గత దశాబ్దంగా ప్రభుత్వం ఎన్నో మార్పులు చేసింది. ఏడవ ఫారం, లేక పియుసి. ఒక సంవత్సరం చదవాలన్నారు. మూడేళ్ళ డిగ్రీ కోర్సు అన్నారు. ప్రాథమిక విద్య దశనుండి పబ్లిక్ పరీక్షలు పెట్టారు. పాఠ్యగ్రంథాలను వరుసగా పెంచుతున్నారు. సాంకేతిక విద్యారంగంలో కూడ నిత్యంమార్పులు చేస్తున్నారు. వీటన్నిటి ఫలితంగా "పరిశోధనా గారంలోని జంతువుల వలే" విద్యార్థులు పరిగణించబడుతున్నారేగాని, స్పష్టమైన గమ్యస్థానం వారికి కన్పించడం లేదు. అదే ప్రస్తుతం విద్యార్థుల అలజడికి ప్రధాన కారణమని ఎంచుతున్నాం.

సిలబస్‌లు,పాఠ్యగ్రంథాలు విపరీతంగా పెరిగాయి. వాటిని బోధించే ఏర్పాటులు మాత్రం మృగ్యంగా వున్నాయి ప్రభుత్వ పాఠశాలలకు పంపితే తమ బిడ్డలు చదువు నేర్చుకో గలరనే విశ్వాసం సామాన్య కుటుంబీకులకు కలగడంలేదు. హైస్కూళ్ళు కాలేజీలో చదువుకునే విద్యార్థులకే గాక, ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల్లో చదువుకునే పిల్లలకుసైతం ప్రయివేట్ ట్యూషన్ చెప్పించి తీరవలసిందే. లేనిచో సరియైన మార్కులురావు; ఉన్నత విద్యకు అవకాశమే లభించదు.

ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, లంచగొండితనం పాదుకుపోయినట్లే విద్యారంగంలో కూడ ఇది సర్వవ్యాపిత మైంది. పరీక్షపత్రాలు దిద్దడంలో, మార్కులు వేయడంలో, వైద్య, ఇంజనీరింగ్ వగైరా సాంకేతిక కళాశాలల్లో సీట్లు సంపాదించడంలో రికమెండేషన్లు, చాటు బేరాలు మామూలయిపోయినాయి

వీటన్నిటివల్లా విద్యార్థిలోకం సంక్షుభితమౌతోంది. మనం నిత్యం చూస్తున్న విద్యార్థుల ప్రదర్శనలు, సమ్మెలు, ఘర్షణలు వగైరా అన్నీ ఆ సంక్షోభానికి వివిధ రూపాలు మాత్రమే.

అందుచేత పోలీసులను ప్రయోగించడం ద్వారానూ, హింసాకాండ ద్వారానూ విద్యార్థుల ఆందోళనను అణచివేయగలమని ప్రభుత్వం భావించితే అంతకంటే భ్రమ మరొకటి వుండబోదు.

విశ్వవిద్యాలయాధికారుల సమావేశం జరిపి, వారి సలహాలను తీసుకుంటామని హోంశాఖామంత్రి శ్రీ నందా కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ "ఈఅశాంతిని నివారించలేకపోతే విద్యార్థులే గాక సర్వులూ విషాదాన్ని భరించవలసి వస్తుందని" బెదిరించారు.

భారతదేశం నేడు అన్ని రంగాలలో ఎదుర్కొంటున్న సంక్షోభం వలెనే, విద్యారంగంలో కూడ అత్యంత క్లిష్టసమస్యను ఎదుర్కోవలసి వస్తున్నది. స్వాతంత్ర్య సముపార్జనానంతరం పద్దెనిమిదేళ్లు గడచిపోయినా, మనకు ఇంతవరకు సుస్థిరమైన జాతీయ విద్యావిధానం రూపొందలేదు. బ్రిటిష్ పాలనలో సామ్రాజ్యవాదుల స్వప్రయోజనాలకోసం ఏర్పడిన బానిస విద్యావిధానంలో మార్పు తేవడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి; మరెన్నో జరుగుతున్నాయి. వాటివల్ల తమ భవిష్యత్తు ఏమిటో బోధపడని అనిశ్చిత పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. అంతేగాని భావిజీవితం యెడల దేశాభ్యుదయం యెడల వారికి విశ్వాసం కలగడంలేదు.

హైస్కూలు, కాలేజీ విద్యాబోధన విషయంలో గత దశాబ్దంగా ప్రభుత్వం ఎన్నో మార్పులు చేసింది. ఏడవ ఫారం, లేక పియుసి. ఒక సంవత్సరం చదవాలన్నారు. మూడేళ్ళ డిగ్రీ కోర్సు అన్నారు. ప్రాథమిక విద్య దశనుండి పబ్లిక్ పరీక్షలు పెట్టారు. పాఠ్యగ్రంథాలను వరుసగా పెంచుతున్నారు. సాంకేతిక విద్యారంగంలో కూడ నిత్యంమార్పులు చేస్తున్నారు. వీటన్నిటి ఫలితంగా "పరిశోధనా గారంలోని జంతువుల వలే" విద్యార్థులు పరిగణించబడుతున్నారేగాని, స్పష్టమైన గమ్యస్థానం వారికి కన్పించడం లేదు. అదే ప్రస్తుతం విద్యార్థుల అలజడికి ప్రధాన కారణమని ఎంచుతున్నాం.

సిలబస్‌లు,పాఠ్యగ్రంథాలు విపరీతంగా పెరిగాయి. వాటిని బోధించే ఏర్పాటులు మాత్రం మృగ్యంగా వున్నాయి ప్రభుత్వ పాఠశాలలకు పంపితే తమ బిడ్డలు చదువు నేర్చుకో గలరనే విశ్వాసం సామాన్య కుటుంబీకులకు కలగడంలేదు. హైస్కూళ్ళు కాలేజీలో చదువుకునే విద్యార్థులకే గాక, ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల్లో చదువుకునే పిల్లలకుసైతం ప్రయివేట్ ట్యూషన్ చెప్పించి తీరవలసిందే. లేనిచో సరియైన మార్కులురావు; ఉన్నత విద్యకు అవకాశమే లభించదు.

ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, లంచగొండితనం పాదుకుపోయినట్లే విద్యారంగంలో కూడ ఇది సర్వవ్యాపిత మైంది. పరీక్షపత్రాలు దిద్దడంలో, మార్కులు వేయడంలో, వైద్య, ఇంజనీరింగ్ వగైరా సాంకేతిక కళాశాలల్లో సీట్లు సంపాదించడంలో రికమెండేషన్లు, చాటు బేరాలు మామూలయిపోయినాయి

వీటన్నిటివల్లా విద్యార్థిలోకం సంక్షుభితమౌతోంది. మనం నిత్యం చూస్తున్న విద్యార్థుల ప్రదర్శనలు, సమ్మెలు, ఘర్షణలు వగైరా అన్నీ ఆ సంక్షోభానికి వివిధ రూపాలు మాత్రమే.

అందుచేత పోలీసులను ప్రయోగించడం ద్వారానూ, హింసాకాండ ద్వారానూ విద్యార్థుల ఆందోళనను అణచివేయగలమని ప్రభుత్వం భావించితే అంతకంటే భ్రమ మరొకటి వుండబోదు.

విశ్వవిద్యాలయాధికారుల సమావేశం జరిపి, వారి సలహాలను తీసుకుంటామని హోంశాఖామంత్రి శ్రీ నందా అంటున్నారు. కాని వారిలో అత్యధిక సంఖ్యాకులు బ్రిటిష్ విద్యావిధానం యెడల దురభిమానం కలిగినవారు. విద్యార్థుల మనస్తత్వాన్ని సానుభూతితో అవగాహన చేసుకోగల శ్రద్ధవారికి లేదు. విద్యార్థులలో అశాంతి తీవ్ర రూపం దాల్చడానికి ఒక విధంగా వారే కారకులనవచ్చు

కాబట్టి ప్రస్తుత విద్యావిధానంలోని లోటుపాట్లను సమగ్రంగా పరిశీలించేందుకు, ఆధునిక విద్యావిధానాన్ని బోధనా పద్ధతులను రూపొందించేందుకు భారత ప్రభుత్వం వెంటనే నిపుణులతో కూడిన కమిషన్ నియమించాలి. ప్రభుత్వ యంత్రాంగంలోనూ, విద్యాసంస్థలలోనూపాదుకుపోయిన ఆశ్రిత పక్షపాతం, అవినీతి వగైరా దుష్ట సంప్రదాయాలను తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలి.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన సోదరులు నిందలకు దుర్భాషలకు స్వస్తి చెప్పుతారా?

"ఐక్య సంఘటన సమస్యల పట్ల వారి వాస్తవ విరుద్ధవైఖరికి మరో ఉదాహరణ... "తమను భారత కమ్యూనిస్టుపార్టీ అని వ్యవహరించాలనేవారి పట్టుదల" అని శ్రీ నంబూద్రిపాద్ రాశారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారు, 'రివిజనిస్టులు', 'డాంగే వాదులు' మొదలయిన పేర్లతో తప్ప, మమ్ములను మరో విధంగా పిలవరు. వారిలెక్కల ప్రకారం,వారు పార్టీని చీల్చిననాడే భారత కమ్యూనిస్టుపార్టీ వారి దైపోయింది. మా పార్టీని సరైన పేరుతో వ్యవహరించవలసిందిగా మేము కోరేది వారొక్కరినే. అయితే మామనుండి చీలిపోయిన మా సహచరుల ధోరణి ఎలాంటిదో మేమెరుగుదుము. అందుకనే వారు మా పార్టీ పేరును వాడుకోరాదని పట్టుబట్టడంలేదు. మరో పార్టీవారెవ్వరూ మా పార్టీ పేరును దొంగిలించలేదు. అందుచ మిగతా పార్టీలవారితో ఆ విషయంలో ఎలాంటి తగాదాలేదు.

మేము శ్రీ నంబూద్రిపాద్‌గారి పార్టీని వారు కోరి పెట్టుకొని, గుర్తింపుపొందిన అధికారయుతమైన పేరుతోనే పిలుస్తున్నాం. వారి పార్టీని, భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) అనీ, సంక్షిప్తంగా క. పా. (మా) అనే వ్యవహరిస్తున్నాం. నంబూద్రిపాద్‌గారూ ఆయన సహచరులూ వచ్చే ఎన్నికల్లో తమ కమ్యూనిస్టు పార్టి (మార్క్సిస్టు) పేరు చెప్పుకొని, భారత కమ్యూనిస్టు పార్టీకి భిన్నమైన తమ స్వంత గుర్తుకే ఓటుచేయమని తమపట్టరాను అడుగుతారని ఆశిస్తాం. అయితే, వారు గనక భారత కమ్యూనిస్టుపార్టీకి చెందిన కంకికొడవలిగుర్తుకే ఓటువేయమని ఓటర్లను కోరితే మాకు ఎలాంటి అభ్యంతరమూ వుండదు. బ్యాలట్ పత్రాలపై వుండేపేర్లతోనే ఆయా పార్టీలు వ్యవహరించడంలో అభ్యంతరం వుండనవసరం లేదు. పురప్ లతో ఎలాంటి పనీలేదు.

మా పార్టీపేరు విషయంలో మేము ఎవ్వరితోనూ రాజీపడే సమస్యలేదు. మారుపేర్లతో వచ్చే పుత్రరాలను త్రిప్పివేసే హక్కు మాకు వుంది. శ్రీ నంబూద్రిపాద్ అందుకు దుగ్గపడనవసరంలేదు.

తమ పార్టీ భారత ప్రభుత్వ "ఎన్నికల కమిషన్‌లో కుదుర్చుకున్న ఒప్పందం" ప్రకారం, తమకు ఎదరిపార్టీని (కమ్యూనిస్టు పార్టీని) రివిజనిస్టులనీ.....మితవాద కమ్యూనిస్టులనీ..... డాంగేయులనీ (అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో ట్రాట్‌స్కీయిస్టులు మొదలైన పేర్లు చరిత్రలో వాడుకలోకివచ్చిన విరుదాలనే. మనదేశ కమ్యూనిస్టు వుద్యమంలోనూ యీ పేరు వాడుకలోకి వచ్చింది.") పిలిచే అధికారం లభించిందని "శ్రీ నంబూద్రిపాద్ రాస్తున్నారు,"

తమపార్టీకి ఎన్నికల కమిషన్‌సమక్ష యిలాంటి ఒప్పందం కుదిరిందని ఆయన చెప్పేదాంట్లో అర్థం పర్థంలేదు. భారత రాజ్యాంగం రీత్యా అలాంటి ఒప్పందాలు ఆస్కారమే లేదు. ఎన్నికల కమిషన్ దృష్టిలో నంబూద్రిపాద్ గారిది భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు). అని ఒక కొత్త పార్టీ: దానికి ఒక ప్రత్యేక ఎన్నికల చిహ్నం వుంటుంది. పార్టీఅభ్యర్థిగా శ్రీ నంబూద్రిపాద్ లోగడ పలుసార్లు పోటీ చేసిన భారత కమ్యూనిస్టుపార్టీ, దాని ఎన్నికల చిహ్నమూ, యథాతథంగానే వుంది.

ఇక మా పార్టీని నిందించేటందుకూ, మా పార్టీపైన అభాండాలు వేసేటందుకు వారికున్న హక్కువిషయమంటారా! అలాంటి దూషణా పూరిత వినడాలాన్ని వాడటంలో వారిని అందెవేసిన చేతులు, వారికి జ్ఞానోదయం కలగాలని ఆశించడం తప్ప మరో మార్గం లేదు. ఈ విషయంలో నంబూద్రిపాద్‌గారిని ఆయన పార్టీ వారినీ ఎవరూ శాసించలేరు. రాజకీయ రంగంలో ఒక రకమైన నీతి నియమాలకూ, సత్యానికీ కట్టుబడి వుండాలని వారిని కోరడం తప్ప ఎవరు చేయగల్గిందిగానీ ఏమీలేదు.

'ట్రాట్స్కీయిస్టులు'నే చరిత్రాత్మకమైన పుదాహరణకు శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తావించినందువల్ల యిక్కడ ఒక విషయం చెప్పాననుకుంటున్నాను. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు దశలో కొద్దిమంది ట్రాట్స్కీ వాదులు కమ్యూనిస్టుపార్టీ నుండి కమ్యూనిస్టు వుద్యమంనుండి బయటకు వెళ్ళిపోయారు. వాళ్లతామేనిజమైన లెనినిస్టులనీ. విప్లవవాదులనీ ప్రకటించుకున్నారు. తాము బయటకుపోగా కమ్యూనిస్టుపార్టీల్లో మిగిలిపోయిన వారంతా. మితవాద సంస్కరణవాదులనీ, ద్రోహులనీ, సోషల్ డెమొక్రాట్‌లనీ నిందించారు. అదేవర్గత యీ నాడు పునరావృత మవుతున్నదని సూచించడం మా దురుద్దేశంకాదు, ద్వేషభావంలో, పేర్లు పెట్టడంలో, దూషణా పూరితమైన పదజాలాన్ని వాడటంలో వారికీ వీరికీ మధ్యవున్న సారూప్యతను తప్పక గుర్తించవలసినదే మాత్రమే మా అభిప్రాయం.

ఎదటి పక్షాన్ని విమర్శించడంలో శ్రీ నంబూద్రిపాద్‌కు వెనుకా ముందూలేదు. తన వాదన అర్థవంతంగా వుందా లేదా అనే సంగతిపుగూడా ఆయనకులేదు. స్థూలంగా మొత్తం మీద యిన్ని స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్నాం అని చెప్పినందుకు. ఆయన మా పార్టీని తప్పుపడుతున్నారు. నిర్దిష్టంగా ఫలాని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని పార్టీ చెప్పలేదు. సహేతుకంగా మాకు రావలసిన నియోజకవర్గాల్లో మాత్రమే కాంగ్రెస్‌తో పోటీ పడ్తామని చెప్పడమే పార్టీ ప్రకటన వుద్దేశం. మేము గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నామనీ (ఎవరినుండి అనేది ఆయన చెప్పరు). 'బుకాయిస్తున్నా' మనీ. 'దుష్ట ఎత్తుగడలతో జేరమాడుతున్నా' మనీ ఆయన అంటున్నారు.

స్థూలంగా యిన్ని స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్నామని చెప్పే హక్కు మా పార్టీకి లేదని వారి భావమా అందుకు ముందుగా శ్రీ నంబూద్రిపాద్‌నుండే, వారి పార్టీనుండి మేము అనుమతిపొందాలా? మా బలాన్ని 'అతిశయించి' చూపుకున్నామని వారు ఆరోపిస్తున్నారు. తిరిగి యీ విషయంలో కూడా మా శక్తిగురించిన అంచనాలు మాకు తెలుసు. ఎన్నికల పోరాటంలో మేము "కాంగ్రెసు తోకల"మై పోయామనేవారు. మా యావత్శక్తినీ మాకు దీసుకొని పాలకపార్టీతో ఎన్నికల పోరాట రంగంలో తలపడతామనేసరికి, ఇప్పుడేమో యిస్తున్నా' "బుకా" రంటున్నారు. ఎవరి విషయంలోనూ బురాయింపవలసిన పనిగానీ, యితరుల అవలింపులకు లొంగాల్సిన పనిగానీ మాకులేదని శ్రీ నంబూద్రిపాద్ అర్థంచేసుకోవాలని కోరుతున్నాం.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఐక్యత ఏర్పడకుండా భారత కమ్యూనిస్టు పార్టీ అడ్డు కొంటున్నదని తూలనాడుతూ "రివిజనిస్టు మహాశయులారా! కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఐక్యతను మరింత పటిష్టం చేస్తారా?" అనే శీర్షికతో తమపార్టీ వారపత్రిక పీపుల్స్ డెమొక్రసీలో ఇ. యం యస్. నంబూద్రిపాద్ ఒక వ్యాసం వ్రాశారు దీని అనువాదం "జనశక్తి" సెప్టెంబరు 6 వ తేదీ సంచికలో ప్రచురించారు. వామపక్షాల ఆగస్టు తీర్మానం పర్యవసానంగా వ్యక్తమవుతున్న ఐక్యతా వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ఈ నిందా ప్రచారం ఎలా అభాండాలతోను. అసత్యాలతోనూ కూడుకొని వున్నదో వివరిస్తూ శ్రీ భూపేష్‌గుప్త ఇచ్చిన సమాధానం మొదటి భాగం నిన్న ఇచ్చాం. రెండవ భాగం నేడిస్తున్నాం.

శ్రీ భూపేష్ గుప్త

మూలమైన అంచనాపేరుకోవలసింది మేము కాదా? అందుకూడా మేము మార్క్సిస్టుకమ్యూనిస్టుమిత్రుల అడేశాన్ని శిరసా వహించవలసిందేనా అయితే మా అంచనాలను తెలుగులేనని గానీ, మేము పొరబడటం జరగనే జరగదనిగానీ చెప్పడం లేదు.

కమ్యూనిస్టుపార్టీ పెద్ద ఎత్తున కాంగ్రెసుతో పోటీ పడదామనే భావం నైతం శ్రీ నంబూద్రిపాద్‌కు దుస్సహంగా వుంది. ఇదివరలో మేము "కాంగ్రెసు తోకల"మై పోయామనేవారు. మా యావత్శక్తినీ మాకు దీసుకొని పాలకపార్టీతో ఎన్నికల పోరాట రంగంలో తలపడతామనేసరికి, ఇప్పుడేమో యిస్తున్నా' "బుకా" రంటున్నారు. ఎవరి విషయంలోనూ బురాయింపవలసిన పనిగానీ, యితరుల అవలింపులకు లొంగాల్సిన పనిగానీ మాకులేదని శ్రీ నంబూద్రిపాద్ అర్థంచేసుకోవాలని కోరుతున్నాం.

దబాయింపులు పనికిరావు

ఎన్నికల్లో స్థానాల పంపిణీ అనేది, ప్రజాతంత్ర ప్రతిపక్షం అంతరంగిక వ్యవహారం. ప్రజాతంత్రపక్షాలు పరస్పర చర్చలద్వారా ఆ విషయాన్ని పరిష్కరించుకోవాలి.మిగతా వామపక్షాలకంటే తమ బలాధిక్యతను నిరూపించుకోనే దృష్టితోగాక, కాంగ్రెసును గట్టిగా ఎదిరించేందుకు వీలుగా, దానిని సాధ్యమైనన్ని ఎక్కువచోట్ల ఓడించే విధంగా అవసరం పరిష్కరించుకోవాలి. వామపక్షపార్టీలు పరస్పరం మెడలు విరుచుకోవడం కాదు చేయవలసిన పని. పాలకవర్గ పార్టీనుండి సాధ్యమైనన్ని హెచ్చు స్థానాల్ని రాబట్టుకోవడానికి కృషి చేయాలి,

వామపక్ష పార్టీల మధ్య పరస్పర శతృభావం ద్వారా గానీ, ఒకరోనులను నొక్కివేయడానే పద్ధతుల ద్వారా గానీ, ప్రజాతంత్ర ప్రతిపక్షంమధ్య స్థానాల కేటాయింపు సమస్య సరిష్కారంకాదు, ఈ కృషిలో ఎన్నో అడ్డంకుల్ని అధిగమించాల్సి వుంటుంది, ఎంతోఓపికతో పనిచేయవలసి వుంటుంది. ఎన్నో అంశాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాల్సి వుంటుంది.

స్థానాల విషయంలో మా పార్టీ 'సమర్థించలేని' కోర్కెలు కోరుతున్నదంటూ శ్రీ నంబూద్రిపాద్ యిలా రాశారు: "పస్తున్న చిక్కాల్లో మూడు, రివిజనిస్టులకూ మధ్య స్థానాల కేటాయింపు దగ్గరే" అని చెప్పి ఆయా నియోజకవర్గాల్లో, ఆయా పార్టీల రాజకీయ, నిర్మాణ బలాల్నిబట్టి (స్వల్ప సర్దుబాట్లు వుండొచ్చు) స్థానాల సర్దుబాటు సాధ్యం, అని ఆయన సూత్రీకరించారు.

అసంతృప్తమైన కోర్కెలవల్ల చిక్కు లేర్పడతాయనడంలో ఎవరికీ అభ్యంతరం వుండదు.

పార్టీ బలాబలాల విషయంలో తాను చెప్పిందే వేద వాక్యమనే నంబూద్రిపాద్ వైఖరితో ఎవ్వరూ ఏకీభవించడం సాధ్యంకాక పోయినప్పటికీ (అక్కడ వామపక్షపార్టీలలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, భారత కమ్యూనిస్టుపార్టీలకు ఇతర పార్టీల కన్నా ఎక్కువ బలంకంది కొంటే ఆ చిన్నపార్టీలకు ఎక్కడా ఒక స్థానం ఇవ్వకూడదనే వాదనను అంగీకరించగలమా?) పార్టీ 'బలం' చాలా ముఖ్యమైన అంశమనే విషయం అంగీకరించవలసిందే. ఎందుకంటే, విజయావకాశాలకు అది తోడ్పడే అంశం.

కమ్యూనిస్టుపార్టీ తనకు రావలసిన సీట్లను గురించి తన రాజకీయ, నిర్మాణబలాన్నీ తన పటుపుబడినీ సరిగా అంచనా వేసుకోవుండా చెప్పడం లేదని నంబూద్రిపాద్‌కు మేము స్పష్టం చేయవలసివున్నాము. వాస్తవంలో మా పార్టీకి వున్న బలం, పటుపుబడి దృష్ట్యా మాకు హక్కులేని ఏ నియోజకవర్గాన్నీ మాకు కేటాయించాలని మేము కోరలేదు. ఈ సందర్భంలో మా పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం చేసిన ప్రకటనను ఉదహరిస్తున్నాము.

"వాస్తవ మేమిటంటే ఏ నియోజకవర్గాలకైనా తే ఇతర వామపక్ష పార్టీలకన్న, మా పార్టీకే కాంగ్రెసును ఓడించడానికి, అందుకు సమర్థవంతమైన ప్రాతిపదికపై ఐక్యతను పరిష్కరించేయడానికి ఎక్కువ అవకాశాలువున్నాయి అని నియోజకవర్గాలను మాత్రమే తమకు కేటాయించాలని కోరడం తన విధానమని మా పార్టీ స్పష్టంచేసింది."

దురదృష్టవశాత్తు, తమ బలాన్ని గురించి వగటురకలలు కనడమనే జబ్బు నంబూద్రిపాద్‌నూ, ఆయన పార్టీనీ పట్టుకొన్నది. అంతమాత్రమే ఐతే ఎవరికీ బాధలేదు. కాని ప్రతి నియోజకవర్గంలోను కమ్యూనిస్టుపార్టీ బలాన్ని పటుపుబడినీ గురించి తమకుగల అంచనాను మాకు చెప్పకుండా మేము అంగీకరించాలని వారి వాదన. ఇలాంటి ఆత్మవంచనలోనూ, తాము చెప్పింది మాకు శిరోధార్యమనేఅహంభావంలోను, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాలలో వారికన్న మా పార్టీకే ఎక్కువ బలమున్నదని స్పష్టంగా కనిపిస్తున్న అనేక నియోజకవర్గాలను తమ కివ్వాలని వాడు కోరుతున్నారు. ఏ పార్టీకూడ దీన్ని అంగీకరించజాలదనే స్పష్టమే. నంబూద్రిపాద్, ఆయన సహచరులు కొద్దంత వాస్తవదృష్టి అలవరచుకొంటే వస్తున్నర చర్చలద్వారాను, అంతరాల ద్వారాను, పార్టీల బలాబలాల్లో అస్థిర త్యాసాలు లేని నియోజకవర్గాలలో ఇచ్చి పుచ్చుకునే ధోరణి అవలంబించడం ద్వారాను ఈ "చిక్కును" తప్పకుండా అధిగమించగలం.

ప్రస్తుతం ఉభయ కమ్యూనిస్టు పార్టీలకుగల స్థానాలలో సహా వివిధ ప్రజాస్వామిక పార్టీలకు స్థానాల విషయంలో ఎటువంటి మార్పు చేయవానే సూత్రాన్ని పాటించాలని మా పార్టీ చేసిన సూచనలో తప్పేముంది? మనకు మామూలుస్థాయిక ఎన్నికల అనుభవం వుంది. ప్రజాస్వామిక పార్టీలు గెల్చుకొన్న ఆయా నియోజకవర్గాల విషయంలో పేచీ పెటడానికే సూత్రం విషయంలో గతంలో మనం పట్టుబట్టడమేకాక, దాన్ని పాటించిన మాట వాస్తవంకాదా? మొదట ఈసూత్రాన్ని గౌరవించకపోతే, ఐక్య సంఘటన అందని పండు కావడమేకాక, ప్రజాస్వామిక పార్టీలు పరస్పరం పోటీచేసే విధానకత పరిస్థితిపాడ ఏర్పడుతుందనే విషయం నంబూద్రిపాద్‌కు తెలియా? మనమంతా కలిసి కాంగ్రెసు చేతిలోవున్న సీట్లను లాగివేయడంలోకన్న మా సీట్లను లాగివేయడంలో నంబూద్రిపాద్ ఎందుకు ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు?

నంబూద్రిపాద్‌కు తలనొప్పి కలిగిస్తున్నదిదైన పేర్కొన్న సూత్రంకాదు; మా పార్టీ, ఇతరులందరికీ ఈ సూత్రం సరిమైనదే. కాని ఈ సూత్రాన్ని మాకున్న సీట్ల విషయంలో పాటించాలని మేము కోరితే మాత్రం నంబూద్రిపాద్ దృష్టిలో అదిమహా పరాధమూ, విధ్వంసకరదత్యా, అవుతున్నది. తమముఖ్యనాయకులకందరికీ స్థానాలు చూపించాలని ఇతర పార్టీలు కోరడం పూర్తిగా సరియైనదే. కాని' అదే మేమూ మా పార్టీకి చెందిన ప్రముఖ పార్లమెంటు సభ్యుల విషయంలోను, శాసన సభ్యుల విషయంలోను చెప్పితే, నంబూద్రిపాద్ మాపై విరుచుకుపడతారు.

పార్లమెంటులోను,శాసనసభలలోను వారు ప్రకటించిన దేవధర్మాన్ని వారిని తిరిగి ఎన్నుకొనడం అవసరమనీప్రజానీకం చెప్పినా అయినకు అది ఘాతుచేయవలసిన విషయం కాదు! ప్రస్తుతమున్న కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు సభ్యులలోను శాసన సభ్యులలోను సాధ్యమయినంతమందిని స్థానభ్రష్టులను చేయడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి సంపూర్ణాధికార ముండాలనేది నంబూద్రిపాద్ ఆశయమైతే తప్ప ఈ ద్వంద్వ ప్రమాణం మన అవగాహనకు మించినది.

నంబూద్రిపాద్, సహజంగా "బలాబలాలను" గురించి శరపరంపరలుగా మాట్లాడుతున్నారు.

తన ఆజ్ఞలను శిరసావహించకుంటే కమ్యూనిస్టుపార్టీకి "మరో కేరళ" ఎదురవుతుందనుకూ అని హెచ్చరిక చేస్తున్నారు. (కేరళ మధ్యంతర ఎన్నికలలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి 12 లక్షల ఓట్లురాగా మా పార్టీకి 1½ లక్షల ఓట్లు వచ్చాయనే విషయం ఆయన అహంకారాగ్రత్తగా మరచిపోతున్నారనుకోండి) నంబూద్రిపాద్‌వంటి రాజకీయ నాయకుడు ఇంతకన్న విజ్ఞతతో కూడిన, ఇంతకన్నా నిర్మాణాత్మకమైన వాదనలు తేవాలికాని బెదరింపులకు దిగరాదు. సమస్యలను తన కేరళ కళ్ళద్వారాతో చూడకుండా వుండడం నంబూద్రిపాద్‌కు శ్రేయస్కరం.

సీట్ల దృష్టిలో చూచినప్పుడు, వచ్చే సార్వత్రిక ఎన్నికలు నంబూద్రిపాద్‌కు ఆయన పార్టీకి పూలపాన్పులాగానూ, మా పార్టీకి ముళ్ళపొదగానువుండబోదు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన మా మిత్రులు తమ భ్రమలనుండి, తమ స్వప్న ప్రపంచం నుండి ఎంత త్వరగా కిందికి దిగివస్తే కాంగ్రెసుకు వ్యతిరేకంగా జరిగే ఉమ్మడి పోరాటానికి అంత మేలు.

తన ఆదేశాల మేరకు మేము నడచుకోకుంటే, "ఐక్య సంఘటనకు విచ్ఛిన్నం" చేసినవనేవారికి మేము పాల్పడినట్లుగా నంబూద్రిపాద్ శ్రీముఖం జారీచేస్తున్నారు. అలాంటి శ్రీముఖం చూస్తే నవ్వుపుట్టున్నది. మన్నిత్తమైన అన్ని సమస్యలను గురించి, వాటి పరిష్కారమార్గం కనుగొనేవరకు నంబూద్రిపాద్ పార్టీతో చర్చించడానికి మా పార్టీ సిద్ధమే. అయితే బుజ్జగింపులకు బెదరింపులకు కమ్యూనిస్టుపార్టీ లొంగదు. కాంగ్రెసుపార్టీని ఓడించి పదవినుండి కూలద్రోయడం కన్నా మా పార్టీని నాశనం చేయాలని భావించేవారి కోసమైతే మా పార్టీ రాజకీయ వానప్రస్థాశ్రమం స్వీకరించదు.

పైపెచ్చు, కాంగ్రెసును ఓడించడం కన్నా కమ్యూనిస్టు పార్టీని ఓడించడమే పరమ లక్ష్యంగాగల రాజకీయ సైద్ధాంతిక పంథాను విచ్ఛిన్నకర చర్యగాను, విష్ట్రోహంగానూ, బట్టబయలుచేసి, ఆ పంథాను సర్వవిధాలా ఓడించడం అవసరం. అటువంటి పంథా కాంగ్రెసుకు చేయాతఇచ్చే పంథా తప్ప వేరుకాదు. (సశేషం)

విద్యార్థుల న్యాయమైన కోర్కెలను తక్షణమే అంగీకరించాలి

యస్ యస్. పి. జాతీయ కమిటీ డిమాండ్

మద్రాసు, అక్టోబరు 3

దేశంలోని విద్యార్థుల సాధక బాధకాలను సానుభూతితో అర్థం చేసుకొని, వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించాలని డిమాండ్‌చేస్తూ, సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయకమిటి నేడిక్కడ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఎస్. యస్. పి. జాతీయ కమిటీ మూడు రోజుల సమావేశం నేటితో ముగిసింది.

విద్యార్థులకు, మొత్తం సమాజానికి జరుగుతున్న నష్టాన్ని తీర్చేందుకు విద్యార్థులలో మిన్నుముట్టుతున్న తీవ్ర అసంతృప్తిని బట్టమైన ఉద్యమంగా మలచేందుకు, ఎస్. ఎస్. పి. కార్యకర్తలు పట్టుదలతో కృషి సల్పాలని జాతీయ కమిటీ ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలోని హెచ్చు ప్రైవేటు ఫాక్టరీలలో యజమానులు, మిల్లులో పోలీసులను నియమించి, వారినిఉపయోగించటాన్ని నిరసిస్తూజాతీయకమిటీమరో తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వాలలో మిలాఖతి కార్మికోద్యమాన్ని దెబ్బ తీసేందుకే మిల్లు యజమానులు ఈ పని చేస్తున్నారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

మేర్ మజీదార్ రెహమాన్ నాయకత్వాన తూర్ప

అక్టోబర్ లోగా చేనేత వారికోర్కెలామోదించకుంటే ప్రత్యక్ష చర్య

విజయవాడలో జరిగిన చేనేత వస్త్రోత్పత్తిదారులసభ తీర్మానం

విజయవాడ, అక్టోబరు 4

చేనేతవారి కనీస కోర్కెలను ఈ నెల 31 వ తేదీ లోగా ప్రభుత్వం అంగీకరించి అమలు జరపని యెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష చర్యను నిర్వహించేందుకై ఒక కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటుచేస్తూ నేడిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేతవస్త్రోత్పత్తి దారుల సమావేశం తీర్మానించింది.

[ఈ సభను గురించి నిన్న క్లుప్తంగా నిచ్చాం. ఇప్పుడు వివరంగా యిస్తున్నాం. సం॥]

ఈ మహాసభ మొన్న ఉదయం ఇక్కడ శ్రీ హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగింది. రాష్ట్రంలోని ఏలు ప్రాంతాల నుండి చేనేత సహకార సంఘాల ప్రతినిధులు మాష్టరు వీరవర్ల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర చేనేత కాంగ్రెసు ఏర్పాటు చేసిన ఈ సభకు దాని అధ్యక్షులు శ్రీ తాళ్ళకోటి వీరయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ దామెర్ల రమాకాంతరావు సభను ప్రారంభిస్తూ, కొన్ని ప్రాంతాలలో చేనేత కార్మికులు దివ్యమైన కోర్కెలను పరిష్కరింపవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. పరిస్థితులు ఆలస్యం అయినకొద్దీ, హృదయ విదారకంగాను వున్నాయని తెలిపారు.

నూలు, రంగులు, రసాయనాల ధరలు పెరిగిపోయి, బట్టలపీటులు లేవనీ, చేనేత సహకారసంఘాలలోను, వస్త్రోత్పత్తిదారుల వద్దను బట్టలు గుట్టలుగుట్టలుగా నిలవలు చేసుకుపోయాయని తెలిపారు.

రూపాయి విలువ తగ్గించినందువల్ల ధరలు పెరగవని ప్రధానినుండి ముఖ్యమంత్రివరకు చెపుతున్నా చేనేత కార్మికులు వినియోగించే నూళ్ళు, రంగులు, రసాయనాల ధరలు పెరిగిపోయాయన్నారు. నూలు మిల్లులు కోయంబత్తూరులోను, తదితర ప్రాంతాలలోనున్నాయని, అటువంటప్పుడు మిల్లు యజమానులు నూళ్ళ ధరలను ఎందుకు పెంచవలసి వచ్చింది? అర్థంకాదని అన్నారు. టెక్స్‌టయిల్ కమిషనర్ దీనిపై ఏ చర్యలూ తీసుకోలేదని విమర్శించారు.

ఉత్పత్తిదార్లు చేనేతకార్మికులకు పనులు చూపించవలసి వుందన్నారు. అందుకు ప్రభుత్వంహస్త సహాయంచేసి తోడ్పడాలని లేనియెడల చేనేత కార్మికులు నిరాధారులు కాగల పరిస్థితులు ఏర్పడగలవని అన్నారు.

ప్రణాళికలలో కేటాయించిన సొమ్మును కూడా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టడం లేదని, నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఏనిమిదికోట్లు కేటాయింపగా ఈ సంవత్సరం రు. 60 లక్షలు మాత్రమేబడ్జెట్లో చూపారని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, చేనేత నాయకుల్లో ఐకమత్యం లేకపోవటమే ప్రభుత్వం తనవిధంగా వ్యవహరించటానికి కారణమని, ఐకమత్యంగా వ్యవహరించలేనప్పుడు చేనేత కాంగ్రెసు సంస్థను రద్దుచేసుకోవటం మంచిదని సలహా ఇచ్చారు.

ప్రథమంలో శ్రీ ప్రగడ కోటయ్య స్వాగతం చెపుతూ, కాంగ్రెసుప్రభుత్వం గాంధీజీ ధ్యానాలను విస్మరించి చేనేతపరిశ్రమ నాశనానికి వినియోగపడే ధ్యానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం తమ కోర్కెలపట్ల నిర్లక్ష్యధోరణి అవలంబిస్తే ప్రత్యక్షచర్యకు పూనుకోవాలని, అందుచే చేనేత కార్మికులు సిద్ధంగా వున్నారనిఅన్నారు.

తాళ్ళకోటి వీరయ్య ప్రసంగిస్తూ నేడు చేనేతపరిశ్రమకు దాపురించిన దుస్థితి, కేంద్ర ప్రభుత్వంఅవలంబించిన టెక్స్‌టయిల్ విధానం వల్లనే వచ్చిందని అన్నారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే ఒక కోటి రూపాయల విలువగల వస్త్రాలు నిల్వపడి వున్నాయని చెప్పారు. ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. చేనేత కార్మికులు ప్రత్యక్ష చర్యను పూనుకొని మరొకమారు శక్తి చూపాలని కోరారు.

శ్రీయుతులు దాసరి జగన్నాథరావు అక్కల కోటయ్య, గంజి పున్నయ్య, సమతం వీరకోటయ్య, పింజల, వెంకటేశ్వర్లు, అరటి పానకాలు, కాశీ శంకరయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

తీర్మానాలు

సభవారు క్రింది తీర్మానాలను ఆమోదించారు.

"ప్రభుత్వము అవలంబిస్తూ వచ్చిన చేనేత వ్యతిరేక విధానాల ఫలితంగా యేర్పడిన చేనేత వస్త్ర వ్యాపార హాంక్యములవలన మన రాష్ట్రములోని చేనేత సహకార సంఘాలవద్దను, మాస్టరు వీవర్సు, లేదా, చేనేత వస్త్రోత్పత్తిదారుల వద్దను షుమారు 21 కోట్ల రూపాయిలు ఏయిరోజుల ఒకటు గుట్టలుగా నిలబడి పోవటముతో లక్షలాది చేనేత పారిశ్రామిక కుటుంబాలకు చేతి నిండుగా పనిలేక పోయింది. సమకూరుచుండిన పారిశ్రామిక వేతనాలతో, నిరాధరంగా మిగిలిన దారులుగల అహోరాత్రాలను తమ తమ నిత్యజీవితావసర వస్తువులను కొనలేక దినమొక్కటి గడపవలసిన దుస్థితి దోర్చకుండింది.

నేటి దుస్థితికి ప్రధాన కారణాలు:—

(1) 1948 లో చేనేత పరిశ్రమను ప్రత్యేక కేంద్రపరిధిలో తీసుకొని ఉత్పత్తి స్థానాలను నెలవలపున్న పవర్ మగ్గాలపై స్వేచ్ఛగా ఉత్పత్తిచేయించుటయిట.

(2) మిల్లుగుడ్డలపైనున్నవన్నీ ఎంతోన్ని మిల్లులను నెలవులపున్న పవర్ మగ్గాలపై గిడ్డిస్తున్నవి కావటం.

(3) ఎత్తివేయబడ్డ ఎంతోన్ని ఉత్పత్తిదారులు కలర్ పీస్‌ల రూపంలో వస్తున్న కోట్ల గజాల మిల్లుబట్టలపైన, పవర్ మగ్గాల బట్టలపైన అమ్మకం పన్ను లేకుండుట.

4. చేనేత పరిశ్రమ వినియోగిస్తున్న నూళ్ళు, రంగులు, రసాయనములపై వివిధ ఎక్సయిజ్ సుంకాలను విధిస్తూ, మిల్లులు ఉపయోగిస్తున్న నూళ్ళపై ఎక్సయిజ్ సుంకాన్ని వేయకపోవుట.

5. రూపాయి విలువ తగ్గింపును సాకుగా తీసికొని దేశములో ఉత్పత్తి యగుచుండిన రంగులు, రసాయనములు, నూళ్ళ ధరలు విపరీతంగా పెరుగుచున్నప్పటికీ వాటిని అదుపులో ఎట్టి దర్యాతీసుకొనకపోవుట.

6. రూపాయి విలువ తగ్గింపుతో అన్నాన్నంటిన ఆహారధాన్యాలు, తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో, విశేషముగా చేనేత బట్టలను వాడకం చేయు ప్రజల ఆదాయం దినవెచ్చాలకు చాలక గుడ్డల కొనుగోలును అపివేయుట.

ఈ వివిధ విధానాల ఫలితంగా మున్నెన్నడూ ఎరుగని చేనేత వస్త్ర మాంద్యం ఏర్పడి, లక్షలాది చేనేత పారిశ్రామికులు ఎదుర్కొనుచుండిన వివత్కర పరిస్థితులను తొలగించుటకు పదే పదే విన్నవించుకొన్నప్పటికీ కదలిక లేకపోవడం విచారకరం.

చేనేత పారిశ్రామికుల దుస్థితి నివారణకై అక్టోబరు 31 వ తేదీలోగా యీ దిగువ సహాయ కార్యక్రమములకు అమలువరచాలని యీ మహాసభ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును అర్థిస్తున్నది.

(1) ఆంధ్ర చేనేత సహకార సంఘానికి కనీసం రు. 25 లక్షల వడ్డీలేని ఋణాన్ని మంజూరు చేయాలి.

(2) కేంద్ర ప్రాథమిక సహకార సంఘాలకు యివ్వ తేలివున్న సుమారు రు.40లక్షల రిబేటును వెంటనే చెల్లించాలి.

(3) ప్రాథమిక చేనేత సహకార సంఘాల వద్దగల గుడ్డలనిలవలపైఋణాలను జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నుండి మంజూరు చేయించాలి.

(4) దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని వెంటనే ఒక నెలరోజులపాటు రూపాయికి 15 పైసలు స్పెషల్ రిబేటును మంజూరు చేయాలి.

(5) చేనేత సహకార సంఘాలకు వెలువల ఉత్పత్తి దారులకు ఆర్థిక సహాయము చేయుటకై ప్రభుత్వం లాగడానే అంగీకరించియున్న రాష్ట్ర చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయ సంస్థలు వెంటనే నెలకొల్పాలి.

(6) చేనేత సహకార సంఘాలకేగాక, తదితర చేనేత వస్త్రోత్పత్తి దారులకు స్టేటు బ్యాంకు, షెడ్యూలు బ్యాంకులనుండి గుడ్డల నిల్వలపై ఋణాలను మంజూరు చేయించాలి.

ఈ కనీస కోర్కెలను అక్టోబరు 31 వ తేదీకి ప్రభుత్వం అంగీకరించి అమలుపరచని యెడల, అవసరమగు ప్రత్యక్ష చర్యకు గడంగుటకై తగు కార్యక్రమమును రూపొందించి అమలు పరచుటకై యీ మహాసభ కార్యాచరణ సంఘమును నియమించడమైనది.

శ్రీయుతులు తాళ్ళకోటి వీరయ్య ప్రసంగిస్తూ కోటయ్య, ఇసుమర్తి వీరభద్రరావుకాశిన బసవరాజు, చిట్టా పెదవెంకటస్వామి టి, రామకృష్ణయ్యగుప్తం మల్లయ్య నున్న యల్లమందయ్య, దామర్ల రమాకాంతరావు, సింగం పుసుష్టాలం, అరికాటి పానకాలు, బందారు వెంకట్రామయ్య, సమతం వీరకోటయ్య యస్. సింగారయ్య

బాలిక పెదవులను అంటించిన దారుణం

బొంబాయి, అక్టోబరు 2

ఉత్తర బొంబాయిలోని ఒక బాలికా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఒక బాలికకు శిక్షగా ఆమె పెదవులను జిగురు టేపుతో అంటించిన ఉదంతంలో విద్యార్థుల ఆందోళన ఫలితంగా ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సుహాసిని దివాన్జీ, పాఠశాల కార్యదర్శి శ్రీ కాంతిలాల్‌షా ఇరువురూ తమ పదవులకు రాజీనామా ఇచ్చినట్లు పాఠశాల ధర్మకర్తలసంఘం నేటిరాత్రి ప్రకటించింది.

పాఠశాల కార్యదర్శి నివాసం నిండుట ఈరోజంతా విద్యార్థులను, పోలీసులను సంఘటనలు జరుగుతూనే వున్నాయి.

పాఠశాల ధర్మకర్తలు నేడు సమావేశమై ప్రధానోపాధ్యాయినిపై వచ్చిన ఫిర్యాదులపై వివరాలు జరపవలసినదిగా ఇద్దరు సభ్యులతో ఒక కమిటీని నియమించింది.

కమిటీ సభ్యులు ఈ ఫిర్యాదులను దర్యాప్తు జరిపి, ప్రధానోపాధ్యాయిని, పాఠశాల కార్యదర్శి పదవులలో వుంచరాదని చెప్పి, వారి నుండి రాజీనామా పత్రాలను తీసుకొన్నారు.

పదవ తరగతికి పబ్లిక్ పరీక్షలు

2 సంవత్సరాలలో జరగగలవని శ్రీ బుల్లెయ్య వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 3

పదవ తరగతికి, పబ్లిక్ పరీక్షలు జరుపడానికి సంబంధించి, రెండు సంవత్సరాలలో నూతన పరీక్ష సంస్కరణలను ప్రవేశపెట్టడానికి, అన్ని సన్నాహక చర్యలు పూర్తి కావాలని ఉన్నత విద్యాశాఖాధికారి శ్రీ బుల్లెయ్య అన్నారు.

చింతల్‌బస్తీలోవున్న రాష్ట్ర విద్యాసంస్థ హాస్టల్‌వద్ద విద్యాశాఖ యేర్పాటుచేసిన పరీక్ష పత్రాల నిర్దేశక రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ విద్యోత్సవంలో గత శనివారం ప్రసంగిస్తూ తరువాత జరిగే వర్క్‌షాప్ సమావేశం డిశెంబరులో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన నూతన పాఠ్యాంశాలను నిర్ణయిస్తుందనిఅన్నారు.

వర్క్‌షాపు నివేదిక సమగ్రంగావుంటుంది. అదిసంచిస్తూ, పరీక్షపత్రాలు చూసే విషయాలలో ఉపాధ్యాయులను శిక్షణను యేర్పాటు చేయాలని రాష్ట్ర విద్యా సంస్థను, విజ్ఞాన సంస్థను విజ్ఞప్తి చేశారు. జాతీయ విద్య ఎలా బోధన, విద్యాశిక్షణ, సంస్థ పాఠ్యాంశాలు, అందవా శాఖ ప్రత్యేక సలహాదారు. శ్రీ వై. ఎల్‌వర్డన్ అంతకుముందు ప్రసంగిస్తూ పరీక్ష పత్రాల అందవాలు కట్టడానికి అందవాల సామగ్రి ఉత్పత్తిచేయవలసిన అవసరం వుందని అన్నారు.

ఈ వర్క్ షాపు నాలుగు భాగాలుగా విభజించారు.

ఫాసిస్టు వ్యతిరేక నాయకునికి శిక్ష

బెర్లిన్, అక్టోబరు 3

పశ్చిమ జర్మనీలోని కారల్ గ్రూహేలో విచారింపబడుచూ వచ్చిన ఎమిల్ జెడ్లిట్‌కు శిక్ష విధించారు ఈయన సుప్రసిద్ధ ఫాసిస్టు వ్యతిరేకనాయకుడు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రక్షణవిరుద్ధవర్తనలు చేశారంటూ ఈయనపై ప్రభుత్వం నేరారోపణచేసింది. ప్రజా అభిప్రాయాన్ని, అనమ్మతిని లెక్కచేయకుండా ఏడాది శిక్షవేశారు. మూడేండ్లు పౌరకార్యకలాపాలలో పాల్గొనకుండా నిషేధించారు.

నేను విచారణ ధోరణి చూస్తే ఇది బూటక విచారణ అనీ. సామ్యులందరూ ప్రభుత్వం దబ్బుతిని సాక్ష్యం చెప్పారనీ స్పష్టమైంది. విచారణ చేసిన వ్యక్తే నాజీ. ఇది పశ్చిమ జర్మనీ న్యాయ విచారణ తతంగం.

పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదిక

నాగపూర్, అక్టోబరు 3

మంత్రులు, ప్రభుత్వంపై ప్రజల ఫిర్యాదుల విషయమై పరిపాలనా సంస్కరణల కమిటీ ఈ నెలలో మధ్యంతర నివేదికను అందజేస్తుందనీ, కమిషన్ సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ నేడిక్కడ అన్నారు.

అధికార దుర్వినియోగం, నిరంకుశ ప్రవర్తన, పరిపాలనలో అవకతవకలు గురించి నివేదిక వివరిస్తుందని ఆయన చెప్పారు.

గతనెలలో కమిషన్ ఏలుమార్లు సమావేశం అయ్యిందనీ తిరిగి అక్టోబరు 10 వ సమావేశం జరుగుతుందని చెప్పారు.

నివేదికపాటు లోపాల సవరణకు మార్గాలనుకూడా కమిటీ సూచించుతుందనిఅన్నారు.

విజయవాడ, అక్టోబరు 2

నేడిక్కడ పున్నమ్మకోటలో కల్చరల్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన గాంధీ జయంతి సభకు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య అధ్యక్షత వహించారు. ఆనంతరం శ్రీ కందుకూరి రామభద్రరావుప్రసంగించారు.(వి. వి)

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరి

నెలకొల్పుకోడానికి ఐక్య పోరాటం సాగించాలని శ్రీ యల్లమందా రెడ్డి విజ్ఞప్తి

కావలి, అక్టోబరు 2

కన్సార్టియం సిఫార్సుమేరకు విశాఖపట్టణంలో భారీఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పుకోడానికి ఆంధ్రప్రజలంతా ఐక్యపోరాటం సాగించవలసిన సమయం ఆసన్నమైందని పార్లమెంటులో కమ్యూనిస్టుపక్షనాయకుడు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇంకా యిలా తెలియజేశారు:

ప్రస్తుతం నిమిషం లభ్యంకావనే అభిప్రాయంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పడం సాధ్యంకాదని ప్రణాళికా సంఘ అభిప్రాయాన్ని బలపరుస్తూ ప్రధాన మంత్రి ఇందిరాగాంధి ప్రకటన చెయ్యడం ఆశ్చర్యం కలిగించడంలేదు. ఇందిరాగాంధి ప్రణాళికా సంఘ అధ్యక్షురాలనీ, హైదరాబాదులో 1966 సెప్టెంబరు 26 న అమెచేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి పూర్తిగా నిరాకరించడమేననీ ప్రజలారికీ తెలుసు.

మూడు దక్షిణాది రాష్ట్రాలలోను మూడు చిన్న ఫ్యాక్టరీలు నెలకొల్పాలని యిటీవల ఆమె అభిప్రాయంచెలిబుచ్చారు తన యీ ప్రకటన ద్వారా ప్రధాని అన్ని రాష్ట్రాలను సంతృప్తి పరచాలని వాంఛిస్తున్నారు; కాని ఒకవిధంగా చెప్పాలంటే ఆ ప్రకటన ద్వారా ఒక రాష్ట్రంపై మరొకరాష్ట్రాన్ని రెచ్చగొట్టడం మాత్రమే కాగలదు.

ఈ విషయంలో ఆమె విజయం సాధించలేదు; ఆంధ్రప్రదేశ్ ప్రజలలోను, శాసన సభ్యులోను ఉక్కుఫ్యాక్టరీ విషయంలో వ్యాపించివున్న ఆందోళనను ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రధానికి వెంటనే తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ న్యాయసమ్మతమైన ప్రతిపాదనను కేంద్రం నిరాకరిస్తూనేవుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టువూర్తికావోతున్న ఈతరుణంలో కనీసంగా చెయ్యవలసిన కేటాయింపులనుకూడా కేంద్రం యిటీవల నిరాకరించడం అర్థరహితమైన విషయం. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే దేశంలోని అనేక తరగు ప్రాంతాలకు ఆహారధాన్యాలు సమృద్ధిగా చేయగలదు.

చతుర్థ ప్రణాళికా కాలంలో విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలని కన్సార్టియం సిఫార్సు చేసినా, కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక రూపంలో అడ్డంకులు కల్పిస్తోంది. ఈ సందర్భంలో ప్రధాన మంత్రి యిచ్చిన భాష్యం రహితమైన ప్రకటనను నేను ఖండిస్తున్నాను.

కేంద్రప్రభుత్వం తనకుతానుగా ఆంధ్రప్రదేశ్‌కి ఏ సాకర్యం కలిగించలేదు. ఆంధ్రప్రజలు సంయుక్త పోరాటాలు జరపడం ద్వారానే ఆంధ్ర రాష్ట్రాన్ని, నాగార్జునసాగర్ ప్రాజెక్టును. యితర ప్రాజెక్టులను సాధించుకోగలిగాం.

కన్సార్టియం సిఫార్సుమేరకు విశాఖపట్టణంలో భారీ ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పుకోడానికి ప్రజలంతా ఐక్యపోరాటం జరపవలసిన తరుణం అసన్నమైంది.

కందుకూరు కళాశాల ఉపాధ్యాయ సంఘ ఎన్నిక

కందుకూరు, అక్టోబరు 2

స్థానిక టి ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాలలోని ఉపాధ్యాయ సిబ్బందిలోని నాన్ గెజిటెడ్ సభ్యుల సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. కె. కృష్ణస్వామి అధ్యక్షతను సెప్టెంబరు 30 న జరిగింది. కళాశాల ఉపాధ్యాయసంఘ అధ్యక్షులుగా శ్రీ ఐ. వెంకటస్వామి కార్యదర్శిగా శ్రీ ఎం, పాండురంగారావు ఎన్నుకోబడ్డారు.

విదేశీ పెట్టుబడిపట్ల భారత్ లొంగుబాటు విధానం

భారత ప్రభుత్వం విదేశీ ప్రయివేటు పెట్టుబడిని ఆకర్షించడానికి ఎన్నో మినహాయింపులుయిచ్చి, భారతప్రభుత్వ పారిశ్రామిక విధానంలోని నిబంధనలను ఉదారవంతంగా విడిచిపెట్టి, చివరికి పారిశ్రామిక విధాన సూత్రాలకే తిలోదకాలు యిచ్చినప్పటికీ ఏవిధమైన ప్రయోజనం కలగలేదు.

ప్రభుత్వం అనేక మినహాయింపులు యిచ్చినప్పటికీ, రుణాల రూపంలో విదేశీ మారకద్రవ్యాన్ని రాబట్టడంలో అమెరికా కంపెనీ, ఇంటర్నేషనల్ ఆయిల్ కంపెనీ విఫలమైందని. మనం పూర్తిగా నిర్ధారణ చేసుకోవచ్చు.

అసికి త్రిపాలైన ఎసులు వ్యవహారంలో వలెనే, ఆవే షరతులపై ఇంటర్నేషనల్ ఆయిల్ కంపెనికి అవసరమైన రుణాలు సేకరించవలసిందిగా సెప్టెంబరు 15 వరకు గడువు యివ్వబడింది. అమెరికాలో రుణాలు సేకరించడానికి వీలుగా యీ కంపెనికిూడా అనేక జాతీయ వ్యతిరేక మినహాయింపులు యివ్వబడ్డట్లు తెలుస్తోంది.

ఆ కంపెనికి యిచ్చిన గడువును కేంద్ర ప్రభుత్వం మరొనెల పొడిగించినట్లు కూడా తెలుస్తోంది. అమెరికా కంపెనీ 10 మిహ్రాల్లో అవసరమైన రుణాన్ని సేకరించలేక పోయిందంటే, మరో నెలరోజులు పొడిగించినా రుణాన్ని సేకరించలేదు. అందుచేత కేంద్ర ప్రభుత్వం తిరిగి గడువును పొడిగించవచ్చు

అవమానకరమైన ఎసులు ఒప్పందానికి వ్యతిరేకంగా దేశంలోని వామపక్ష పార్టీలు, కమ్యూనిస్టుపార్టీ మాత్రమే కాదు నిరసన తెలియజేస్తే, కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్‌నాడార్ అనేకమంది కాంగ్రెసు నాయకులు నిరసన తెలియజేశారు.

ఇందిరాగాంధి ప్రభుత్వం అనుసరించిన దేశాన్ని అమ్మివేసే విధానానికి వ్యతిరేకంగా తెలియజేయబడిన జాతీయ నిరసన అది.

ఎసులు తప్పనిసరిగా కావలసి వుండడం వల్ల ఆ ఒప్పందాన్ని చేసుకోవలసి వచ్చిందని తీవ్రంగా చేయబడిన విమర్శను ఎదుర్కొంటూ ప్రధాని ఒప్పందాన్ని సమర్థించుకున్నారు. మద్రాసు ఎసులు ఒప్పందం యితర ఒప్పందాలకు అవర్ణంకాదని ఆమె విమర్శకులకు సమాధానం చెప్పారు.

అమెరికా కంపెనీ తన వాగ్దానాన్ని నిలబెట్టుకోడంలో విఫలమైంది గాన, కాంగ్రెసు ప్రభుత్వం తన వాగ్దానానికి కట్టుబడి నడుచుకుంటున్నట్లు తెలియజేస్తుంది. ఒప్పందం కోసం తాను చేసిన ప్రయత్నాలను మాత్రం ప్రభుత్వం కప్పిపెట్టలేదు. విదేశీ పెట్టుబడిదార్లకు లొంగుబాటు ప్రదర్శించే విధానాన్ని ప్రభుత్వం యింకా అనుసరిస్తోందని అప్పుడే బయటపడుతుంది. (సూ. ఏ.)

వరంగల్లు జిలాలా నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ సంఘం కార్యవర్గానికి అక్టోబరు 10 వ తేదీన, జనగామ తాలూకా కార్యవర్గానికి అక్టోబరు 6 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి

ఐ.ఎల్.టి.డి. వర్కర్సు యూనియన్ కార్యవర్గ నిర్ణయాలు

గుంటూరు, అక్టోబరు 2

ఆంధ్రప్రదేశ్ ఐ.ఎల్.టి.డి. వర్కర్సు యూనియన్ కేంద్ర కార్యవర్గ అత్యవసర సమావేశం యీనెల 25, 26 తేదీలలో గుంటూరు యూనియన్ ఆఫీసులో జరిగినది. ఈ సమావేశమునకు రెండు రోజులు శ్రీ కె. యల్. నరసింహం, శ్రీ కోళ్ళపిట్ల సత్యనారాయణగారలు వరుసగా అధ్యక్షత వహించారు.

సమావేశ ప్రారంభంలో మన యూనియన్ కోశాధికారిగా యూనియన్‌కు యెనలేని సేవజేసి యీ నెల 2 వ తేదీన హఠాత్తుగా మరణించిన శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులు గారి మరణమునకు, అనవసర్తిగాంచి యూనియన్ సహాయ కార్యదర్శి అహమ్మదాలీగారి అకాల మరణమునకు సంతాపాన్ని వెలిబుచ్చుచూ వారి కుటుంబములకు సానుభూతి తెలియచేయుచూ తీర్మానించబడింది.

తరువాత దీనాల బ్రాంచి యూనియన్ సభ్యత్వము గురించి సుదీర్ఘచర్చల అనంతరం ఈ దిగువ తీర్మానములు ఆమోదింపబడినవి;

దీనాలలోని ఐ యస్. టి. డి. కార్మికులు ఆంధ్రప్రదేశ్ ఐ. యస్. టి డి. కంపెనీ వర్కర్సు యూనియన్‌లో చేరే నిమిత్తం దీనాల ఐ. యస్. టి. డి. కంపెనీ వర్కర్సు యూనియన్ రిజి నెం 1194 సురద్దు చేసుకుంటున్న సందర్భములో, ఆ యూనియన్ స్థిరదస్తావులను ఆంధ్రప్రదేశ్ ఐ.యస్.టి.డి. కంపెనీ వర్కర్సు యూనియన్‌కు దఖలు పరుస్తూ, చేసిన తీర్మానమును ఆమోదిస్తూ, వాటిని స్వాధీనపరుచుకొనుటకు తగు వర్యలు తీసుకొనుటకు ప్రధాన కార్యదర్శికి అధికార మివ్వడమైనది.

ఆంధ్రప్రదేశ్ ఐ.యస్.టి.డి. కంపెనీ వర్కర్సు యూనియన్ చిరకాలంగా కోరుచున్న ప్రకారం కంపెనీలో ప్రధానభాగమైన దీనాల ఫ్యాక్టరీ కార్మికులు 3000 మందికైగా ఆంధ్రప్రదేశ్ ఐ. యస్. టి. డి. కంపెనీ వర్కర్సు యూనియన్‌లో సభ్యులుగా చేరినందుకు వారిని యీ సమావేశం అభినందిస్తున్నది. ఈ విధంగా సభ్యత్వం పొందిన వారు దీనాల బ్రాంచికి ఎన్నుకొనిపంపిన బ్రాంచి కమిటీ యీ సమావేశం గుర్తిస్తుంది.

దీనాల బ్రాంచి జనరల్ బాడీవారు ఎన్నుకొని పంపిన కేంద్ర కార్యనిర్వాహకవర్గ సభ్యులగు ఏడుగురిని యీ సమావేశం కో ఆప్టు చేసుకుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి డి. కంపెనీ వర్కర్సు యూనియన్‌కు దీనాల ఐ.ఎల్. టి. డి. కంపెనీ వర్కర్సు మాజీయూనియన్ 1194 రిజి నెం. క్రింద దఖలు పరచిన బిల్డింగు వగైరా స్థిరచర ఆస్తులను సంరక్షిస్తూ, వాటిని అదనిబ్రాంచికార్యకలాపాలకు వినియోగించుకొనుటకు దీనాల బ్రాంచి కమిటీకి అధికార మివ్వడమైనది.

ఇతర సమస్యలపై యీ దిగువ తీర్మానములు ఆమోదింపబడినవి;

31.12.65 వరకు యూనియన్ ఆడిటెడ్ అక్కౌంట్సును ఏకగ్రీవంగా ఆమోదింపడమైనది,

కీ॥శే॥ గంధం ఆంజనేయులు కుటుంబం గుంటూరులో వుండవలసుకున్నంత కాలం ప్రస్తుతం వారు నివసిస్తున్న భాగంలోనే వుండుటకు ఆమోదిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. కుటుంబానికి అర్థికంగా తోడ్పడే విషయం ఆలోచించి నిర్ణయించి, తరువాత కార్యవర్గ సమావేశంలో ఆమోదమునకు పెట్టవలసినదిగా ఆఫీసు బేరర్లను ఆదేశించడమైనది.

శ్రీ కట్టాజేమ్సు కోశాధికారిగా కో ఆప్టు చేసుకోబడ్డారు. 11.9.66 వ తేదీన హైదరాబాదులో జరిగిన ప్రేస్ యూనియన్ ల, ఆసోసియేషన్ కన్వెన్షన్ తీర్మానాను సారం అ కోర్కెలపై

వియత్నాం ప్రజల స్వాతంత్ర్యరక్షణ కొరకు తోడ్పాటు

ఆంధ్రప్రదేశ్ శాంతిసంఘ విజ్ఞప్తి

నిడదవోలు, అక్టోబరు 2

అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణకు గురియై, తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం వీరోచితంగా పోరాడుతున్న వియత్నాం ప్రజలకు సర్వవిధాల సహాయపడవలసిందిగా కోరుతూ, యిటీవల శ్రీ వి. అనంతరామయ్య అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘ కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఆ విజ్ఞప్తిలో క్రింది విధంగా తెలియజేశారు:

వియత్నాంలోఅమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణను, హింసాకాండను గురియై తమస్వేచ్ఛాస్వాతంత్ర్యాల పరిరక్షణను వీరోచితంగా పోరాడుచున్న సోదర వియత్నాం ప్రజల సహాయానికి తోడ్పడండి.

1954 లో అనగా 12 సంవత్సరాల క్రితం దీర్ఘకాలముగా జరిగిన ఇండో-చైనా యుద్ధ పరిమాణ కొరకు జెనీవా ఒడంబడిక జరిగింది. ఆ ఒడంబడిక ఒక్క వియత్నాంకే గాకుండా సౌత్-యీస్టు ఏషియా అంతటా సుస్థిరత కొరకై ఉద్దేశింపబడినది. దానిలో ప్రధానాంశాలు:

1. వియత్నాంలో విదేశ సైన్యాలు గాని, ఆయుధ సామగ్రి గాని యుండరాదు.

2. క్రొత్తగా ఏ సైనిక స్థావరాలు ఏర్పడకూడదు.

3. రెండు సంవత్సరములలోగా ఎన్నికలు జరగాలి.

కాని, జెనీవా ఒడంబడికకు వ్యతిరేకంగా అమెరికన్ సామ్రాజ్యవాదులు దక్షిణ వియత్నాంలో తమ సాయుధ సైన్యాలను దింపి తమ కీలుబొమ్మ ప్రభుత్వ రక్షణ సాకుతో దురాక్రమణ జరిపింది. ఆ విధంగా జెనీవా ఒడంబడికను భగ్నం చేసింది.

అమెరికా ప్రభుత్వం యుద్ధనేపథ్యాన్ని ధార్జటనను, నిబంధనలను పాటించకుండా జెనీవా మహాసభ తీర్మానాలకు విరుద్ధంగా అమానుషంగాను, అనీతిరీతిగానువిదక్షణ రహితంగా సామాన్య ప్రజలను చంపుట, గ్రామాలపైన, పంటచేలపైన మంటల దాడులు, విషవాయువు వేయుట మొదలగు కిరాతక కృత్యములకు పాల్పడి ప్రపంచప్రజలందరిచేత తీవ్రంగా గర్హింప బడుతోంది. అమెరికాలోనే ప్రజలు, న్యాయశాస్త్ర వేత్తలు గూడా వియత్నాంలోని వారి కిరాతక చర్యలను నానాటికి ఎక్కువమంది నిరసిస్తున్నారు. ప్రపంచ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అమెరికా సామ్రాజ్యవాదులు యుద్ధ తీవ్రతను పెంచి ఉత్తర వియత్నాం పట్టణాలైన హానోయ్, హైఫాంగులపై విమాన దాడులు జరుపుటయే గాక, తటస్థ నిస్సైన్యమండలంలో హానా బాంబు దాడులు జరిపి వేలాది నిరాయుధ ప్రజలను హతమార్చుతున్నారు. ఈ దర్యలు మూలంగా మొదవ ప్రపంచ యుద్ధమే సంభవిస్తే మానవజాతి మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. కాన మానవతావాదులు, శాంతి కాముకులు వెంటనే యీ దురాక్రమణయుద్ధాన్ని ఆపుచేయించాలి. జెనీవా ఒడంబడికప్రకారం ఏర్పడిన కంట్రోల్ కమిషన్ అధ్యక్షురాలుగా మనదేశమునకుగల ప్రత్యేక బాధ్యత ననుసరించి, మన దేశంలాగ విధానమైన శాంతి, శాం

రేడియో

గురువారం అక్టోబరు 6
శక 1888 ★ ఆశ్వయుజ 14

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారపరిషత్తు; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు రరళు 7-00 తె. వా; 7-15 వి. లక్ష్మి; 7.45 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం); 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 నాదస్వరం; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12-05 నిలయ విద్వాంసులు; 12-30 కార్మికులకు; 1-00 వి. లక్ష్మి; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 గ్రామలక్ష్మి; 6-00 అం. వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 వంట సీసులు; 7-00 తె.వా; 7-15 దీక్ష; 7-30 చతురంగం; 7.45 రాగం, తానం, పల్లవి; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-40 చిత్రతరంగిణి; 9-00 అం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 ధ్రిల్లింగ్ థియేటర్; 10-00 పొన్నయ్యపిళ్లై కృతులు; 10-30 అం. వా; 10-35 జన గణ మన. - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-45 గేయమాలిక; 8-00 అం. వా; 8-15 హిం.వా; 8-30 వి. రిలే; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12-05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు; 1-00 శ్రీలకు. ఉర్దూ; 1-30 అం. వా; 1-40 చిత్రపథ్‌సే; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 సుబద్ధ సంగీత్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 వి.రిలే; 5-50 వి.రిలే; 6-00 అం.వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్ - కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్యప్రకటనలు; 6-30 వ్యాపసాయిక విషయాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 వి. రిలే; 7-45 వి. రిలే; 8-30 రేడియో న్యూసరీల్; 8-40 లలిత సంగీతం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 ఆంగ్లం; 10-00 ఖయాల్; 10-30 అం. వా; 10-35 హిం. వా; 10-40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-40 వరకు
శనివారములు మాత్రము
(సా॥ 5-30 నుండి రాత్రి 11-10 వరకు)

విశాఖపట్నం

322.5 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

80.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.

62.00 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

[హైద్రాబాద్ మాత్రమే]

11.45 హై. ఎ. వలె; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె; 1-00 శ్రీపాద సుబ్బలక్ష్మి; 1-30 హై. ఎ. వలె; 2-10 శ్రీపాద సుబ్బలక్ష్మి; 2-20 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె.వా; 7-15 హై. ఎ. వలె; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-00 మనస్కాల్ వరదరాజన్; 10-30 హై. ఎ. వలె; 10-40 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, పంగళ గానం; 7-00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7-15 సంగీతపంజరి; 7-30 పన్నీరు తిరుమలై; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ శెయిదిగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 మహిళామంజరి స్త్రీల కార్యక్రమము; 2-30 ప్రసార సమాప్తి.

(5-30నుండి6-40వరకు 60.98 మీ.పైగూడ)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా; 6-05 ప్రాంతీయ శెయిదిగళ్; 6-20 స్థానిక ప్రకటనలు - వాణిజ్యవార్తలు - కార్యక్రమ వివరణ; 6-40 రాజా రామకృష్ణన్; 7-00 తె.వా; 7-15 వాద్యసంగీతం; 7-30 విశ్వవిద్యాలయాలు; 8-00 అంగ్ల; 8-15 అంజలి; 8-30 రేడియో న్యూస్‌రీల్; 8-45 వాద్యసంగీతం; 9-00 అం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 క్రిస్టియన్ కిలే; 10-00 వాద్యగోష్ఠి; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

అణుయుగంలో అంతర్జాతీయ సంబంధాలు

ప్రపంచజనాభా అభ్యుదయ పథంలో పురోగమిస్తూవుంది. ఇది వాస్తవం. 12 వ శతాబ్దంలో ఉత్పత్తి రంగంలో విప్లవాత్మకమైన విజయాలు సాధింపబడ్డాయి. సామాజిక అభ్యుదయాన్ని నిర్ణయించే విజ్ఞానసూత్రాల అభివృద్ధివల్ల కలిగిన ఫలితాలు శేష ప్రజానీకానికి, వర్గాలకు లభించాయి.

'అంతర్జాతీయ సంబంధాలు' అనే విషయాన్ని ఏవరైనా అలోచించి నిర్ణయించినట్లయితే అవి తప్పనిసరిగా జాతులమధ్య సంబంధాలు అని అర్థము చెప్పక తప్పదు. కని విని ఎరుగనటువంటి జాతీయ చైతన్యాభివృద్ధివల్ల, మన కాలంలో తరతరాల సాంఘిక కొద్యమాలలోనికి జనసమూహం పాల్గొనేటట్లు చేయగలిగింది.

అక్టోబరు విప్లవం పెట్టుబడిదారీ ఆర్థిక పునాదులను కదిలించి వేసింది. వలస దేశాలు ఒకదాని తరువాత మరొకటి విముక్తి చెందాయి. విముక్తి చెందిన దేశాలు వాటి అభివృద్ధి కొరకు, నూతన మార్గాలు అన్వేషించాల్సిన స్థితి ఏర్పడింది.

పెట్టుబడి, భూస్వామి ఉత్పత్తి విధానం క్రమేణా ఒక దశనుండి, మరొకదశకు, అనగా ఉన్నతమైన సోషలిస్టు ఉత్పత్తి విధానం వైపుకు పురోగమిస్తూవుంది. అంతర్జాతీయ సంబంధాలు కేవలం రాజ్యాలమధ్య, జాతుల మధ్య సంబంధాలు మాత్రమే కాదు. పరస్పర విరుద్ధమైన రెండు విభిన్న సాంఘిక వ్యవస్థలమధ్య సంబంధాలని కూడ వివరించవచ్చును.

వివిధ వ్యవస్థలుగా జనాభా వర్గీకరణ

ప్రపంచ జనాభాను మూడు భాగాల క్రింద విభజింపవచ్చును. 600 మిలియన్ల ప్రజలు అభివృద్ధి చెందిన పాత పెట్టుబడిదారీదేశాలలో నివసిస్తున్నారు. 11 వందల మిలియన్లప్రజలు సోషలిస్టు దేశాలలో నివసించుచున్నారు. 1800 మిలియన్ల ప్రజలు వర్ధమాన దేశాలలో నివసిస్తున్నారు. 50 మిలియన్లు పైన జనాభా కలిగిన మరికొన్ని దేశాలు ఇంకా వలస, దాసిన విధానం క్రింద నలిగిపోతూనే వున్నాయి. పెట్టుబడిదారీ దేశాలలో సాంఘిక ప్రగతికొరకు సాగిపోరాటం యింకా అంతంకాలేదు. సాంఘిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయా దేశాలలో నున్న కార్మికవర్గ శక్తులు, సాంఘిక న్యాయంకొరకు పోరాటాలు సాగిస్తూనే, దేశీయ, విశేషాంగ విధానాలను నిర్ణయించడంలో క్రియాశీల పాత్ర నిర్వహిస్తూనే వున్నాయి. ఈ విధంగా ప్రపంచంలో విమోచనోద్యమ విధానాలు అభివృద్ధి చెందుచున్నాయి.

సాంఘిక, రాజకీయ పుద్యమాలు, జాతీయ సరిహద్దులను దాటి దేశాలమధ్య, రాజ్యాల మధ్య సంబంధాలను పెంపొందించుచున్నాయి. కార్మిక, యువజన, శాంతి, మహిళా పుద్యమాలు దేశాల మధ్య సంబంధాలను నిర్ణయించడంలో ప్రత్యేక ప్రభావం కలిగియున్నాయి. రాజులు, చక్రవర్తులు పరిపాలించిన కాలంలో ప్రజల పాత్ర చెప్పుకోతగినంతగా లేదు. ఈ కాలంలో ప్రజాఉద్యమాలపాత్ర కనివిని ఎరుగనంతగా వుంది. ఇదే నవీనయుగ ప్రత్యేక లక్షణం. అంతర్జాతీయ సంబంధాలను నిర్ణయించడంలో పెంపొందించడంలో ప్రజాభిప్రాయం ప్రజల నిర్ణయాత్మక పాత్ర ప్రధానంగా కనబడుతూ వుంది. ఈ పాత్ర అనేక రూపాలలో ప్రదర్శితమౌతువుంది ప్రజాందోళన, మహాసభలు. ఊరేగింపులు, సమ్మెలు. సత్యాగ్రహాలు, బంద్ పుద్యమాల రూపములో యీ ప్రజాపెల్లుబ్బ ప్రదర్శితమౌతూవుంది, పత్రికలలో ప్రముఖుల వ్యాసాలు ప్రజాభిప్రాయాన్ని రూపొందిస్తున్నాయి. కొన్ని దేశాలలో ముఖ్యంగా కార్మికవర్గ సంఘీభావం హెచ్చుగా వున్నచోట, ప్రజా పుద్యమాలు బలంగావున్న చోట, ప్రజల ప్రయోజనాలను కాపాడుటకు విప్లవాత్మకమైన సాంఘిక మార్పులు ప్రవేశపెట్టాల్సిన పరిస్థితులు కలుగుచున్నాయి. విప్లవ ప్రతిఘాత శక్తులు తమ ఎత్తుగడలు నెరపేరిన చోట్లల్లా దేశాలను యుద్ధంవైపుకు మరల్చుచున్నాయి. ఎక్కడ అభ్యుదయకర, ప్రజాస్వామిక శక్తులు బలంగా వున్నాయో, ఆ దేశాలలో, శాంతియుత విదేశాంగ విధానం వైపుకు తమ దేశాలను మరల్చ గలుగుచున్నాయి.

సాంఘికాభివృద్ధి; అణుబాంబు

ఉత్పత్తి రంగంలో, సాంఘిక సంబంధాలలో, 20 వ శతాబ్దం, విప్లవాత్మకమైన మార్పులు తీసికొన్నది.

మారణాయుధాలు సృష్టింపబడ్డ కాలమిది. యుద్ధకాలంలో యీ విచ్ఛిన్న మారణాయుధాలు ప్రయోగించినట్లయితే, మానవుడు హుహించడానికి వీలులేనటువంటి తీవ్రమైన, భయంకరమైన పరిణామాలు ఏర్పడుతాయి. అంతర్జాతీయ సంబంధాలపై అణు అయుధాల ప్రభావం వుంది.

అంతర్జాతీయ సంబంధాలను నిర్ణయించుటలో అణు అయుధాలు ప్రధానపాత్రగా వున్నాయా? సమరము, శాంతికి సంబంధించిన విషయాలు నిర్ణయించుటలో మానవ శక్తికన్నా అణుశక్తి మిన్నా?

అభ్యుదయ పథంలో మానవుడు పురోగమించుటయా లేక అభివృద్ధినిరోధకపథంలో తిరోగమించుటయా? శాస్త్రీయ, సాంకేతిక విజయాలను సాధించిన కాలమగుటచే, ప్రస్తుత యుగాన్ని అణుయుగమంటున్నాం. ఇక్కడ ఒక పొరపాటు పడడానికి అవకాశంవుంది. అదే మానవశక్తిని తక్కువ అంచనావేయడం. మానవజాతి ఏ మార్గాన పురోగమించాలో అణు అయుధాలు నిర్ణయించవు. మానవ పురోగమన మార్గాన్ని కొంతకాలం ఆపి కుంటుపరచగలిగిన ఇరవయ్యో శతాబ్దం సాంఘిక మార్పులకోసే శతాబ్దం, శాస్త్రీయ, సాంకేతిక విజయాలు అనివార్యమై సాంఘిక మార్పులకు ప్రజల తార్కాణమైన యుగం.

సనాతన సామాజిక వ్యవస్థ దీటులువారక ముందు, ఒక దేశప్రజలు మరొకదేశ దోపిడికి గురిఅయినప్పుడు. ఒక వర్గాన్ని మరొక వర్గం దోపిడీ చేసినప్పుడు, ఒక దేశ మూడాన్ని, మరొక దేశం కబళించినప్పుడు, ప్రజల్లో మధ్య సంఘర్షణలు అనివార్యంగావుంటూ వుండేవి. పెట్టుబడి విధానంలో అభ్యుదయ పథంలో పురోగమిస్తూవుంది. ఇది వాస్తవం. 12 వ శతాబ్దంలో ఉత్పత్తి రంగంలో విప్లవాత్మకమైన విజయాలు సాధింపబడ్డాయి. సామాజిక అభ్యుదయాన్ని నిర్ణయించే విజ్ఞానసూత్రాల అభివృద్ధివల్ల కలిగిన ఫలితాలు శేష ప్రజానీకానికి, వర్గాలకు లభించాయి.

'అంతర్జాతీయ సంబంధాలు' అనే విషయాన్ని ఏవరైనా అలోచించి నిర్ణయించినట్లయితే అవి తప్పనిసరిగా జాతులమధ్య సంబంధాలు అని అర్థము చెప్పక తప్పదు. కని విని ఎరుగనటువంటి జాతీయ చైతన్యాభివృద్ధివల్ల, మన కాలంలో తరతరాల సాంఘిక కొద్యమాలలోనికి జనసమూహం పాల్గొనేటట్లు చేయగలిగింది.

అక్టోబరు విప్లవం పెట్టుబడిదారీ ఆర్థిక పునాదులను కదిలించి వేసింది. వలస దేశాలు ఒకదాని తరువాత మరొకటి విముక్తి చెందాయి. విముక్తి చెందిన దేశాలు వాటి అభివృద్ధి కొరకు, నూతన మార్గాలు అన్వేషించాల్సిన స్థితి ఏర్పడింది.

పెట్టుబడి, భూస్వామి ఉత్పత్తి విధానం క్రమేణా ఒక దశనుండి, మరొకదశకు, అనగా ఉన్నతమైన సోషలిస్టు ఉత్పత్తి విధానం వైపుకు పురోగమిస్తూవుంది. అంతర్జాతీయ సంబంధాలు కేవలం రాజ్యాలమధ్య, జాతుల మధ్య సంబంధాలు మాత్రమే కాదు. పరస్పర విరుద్ధమైన రెండు విభిన్న సాంఘిక వ్యవస్థలమధ్య సంబంధాలని కూడ వివరించవచ్చును.

వివిధ వ్యవస్థలుగా జనాభా వర్గీకరణ

ప్రపంచ జనాభాను మూడు భాగాల క్రింద విభజింపవచ్చును. 600 మిలియన్ల ప్రజలు అభివృద్ధి చెందిన పాత పెట్టుబడిదారీదేశాలలో నివసిస్తున్నారు. 11 వందల మిలియన్లప్రజలు సోషలిస్టు దేశాలలో నివసించుచున్నారు. 1800 మిలియన్ల ప్రజలు వర్ధమాన దేశాలలో నివసిస్తున్నారు. 50 మిలియన్లు పైన జనాభా కలిగిన మరికొన్ని దేశాలు ఇంకా వలస, దాసిన విధానం క్రింద నలిగిపోతూనే వున్నాయి. పెట్టుబడిదారీ దేశాలలో సాంఘిక ప్రగతికొరకు సాగిపోరాటం యింకా అంతంకాలేదు. సాంఘిక అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయా దేశాలలో నున్న కార్మికవర్గ శక్తులు, సాంఘిక న్యాయంకొరకు పోరాటాలు సాగిస్తూనే, దేశీయ, విశేషాంగ విధానాలను నిర్ణయించడంలో క్రియాశీల పాత్ర నిర్వహిస్తూనే వున్నాయి. ఈ విధంగా ప్రపంచంలో విమోచనోద్యమ విధానాలు అభివృద్ధి చెందుచున్నాయి.

సాంఘిక, రాజకీయ పుద్యమాలు, జాతీయ సరిహద్దులను దాటి దేశాలమధ్య, రాజ్యాల మధ్య సంబంధాలను పెంపొందించుచున్నాయి. కార్మిక, యువజన, శాంతి, మహిళా పుద్యమాలు దేశాల మధ్య సంబంధాలను నిర్ణయించడంలో ప్రత్యేక ప్రభావం కలిగియున్నాయి. రాజులు, చక్రవర్తులు పరిపాలించిన కాలంలో ప్రజల పాత్ర చెప్పుకోతగినంతగా లేదు, ఈ కాలంలో ప్రజాఉద్యమాలపాత్ర కనివిని ఎరుగనంతగా వుంది. ఇదే నవీనయుగ ప్రత్యేక లక్షణం. అంతర్జాతీయ సంబంధాలను నిర్ణయించడంలో పెంపొందించడంలో ప్రజాభిప్రాయం ప్రజల నిర్ణయాత్మక పాత్ర ప్రధానంగా కనబడుతూ వుంది. ఈ పాత్ర అనేక రూపాలలో ప్రదర్శితమౌతువుంది ప్రజాందోళన, మహాసభలు. ఊరేగింపులు, సమ్మెలు. సత్యాగ్రహాలు, బంద్ పుద్యమాల రూపములో యీ ప్రజాపెల్లుబ్బ ప్రదర్శితమౌతూవుంది, పత్రికలలో ప్రముఖుల వ్యాసాలు ప్రజాభిప్రాయాన్ని రూపొందిస్తున్నాయి. కొన్ని దేశాలలో ముఖ్యంగా కార్మికవర్గ సంఘీభావం హెచ్చుగా వున్నచోట, ప్రజా పుద్యమాలు బలంగావున్న చోట, ప్రజల ప్రయోజనాలను కాపాడుటకు విప్లవాత్మకమైన సాంఘిక మార్పులు ప్రవేశపెట్టాల్సిన పరిస్థితులు కలుగుచున్నాయి. విప్లవ ప్రతిఘాత శక్తులు తమ ఎత్తుగడలు నెరపేరిన చోట్లల్లా దేశాలను యుద్ధంవైపుకు మరల్చుచున్నాయి. ఎక్కడ అభ్యుదయకర, ప్రజాస్వామిక శక్తులు బలంగా వున్నాయో, ఆ దేశాలలో, శాంతియుత విదేశాంగ విధానం వైపుకు తమ దేశాలను మరల్చ గలుగుచున్నాయి.

సనాతన సామాజిక వ్యవస్థ దీటులువారక ముందు, ఒక దేశప్రజలు మరొకదేశ దోపిడికి గురిఅయినప్పుడు. ఒక వర్గాన్ని మరొక వర్గం దోపిడీ చేసినప్పుడు, ఒక దేశ మూడాన్ని, మరొక దేశం కబళించినప్పుడు, ప్రజల్లో మధ్య సంఘర్షణలు అనివార్యంగావుంటూ వుండేవి. పెట్టుబడి విధానంలో గండిపడింది. వలస దేశాల పరిస్థితి మారింది. వర్గాలపై అదిపత్యంగోరుకువచ్చిన తరాదా అనిరాని అనుచు వీలు లేదు. లాటిన్ అమెరికాలో విప్లవోద్యమ వ్యాప్తికి క్యూబా ప్రధాన కారణమని, అమెరికా క్యూబాను నిందించి నేరం మోపింది. తనదాను సిద్ధాంత, సాంఘిక సంఘర్షణలు ఏ ఒక్కదేశానికి పరిమితమైలేవు, దేశ సరిహద్దులు దాటి, విశ్వవ్యాపిత సంఘర్షణలుగా రూపొందాయి. ఆర్థిక, సైనిక శక్తి వున్నప్పటికి పాత సామాజిక వ్యవస్థ బాల బలహీనంగావుందని అమెరికా సహితం అంగీకరించక తప్పకలేదు, కాలం తీసిన పాత పెట్టుబడిదారీ వ్యవస్థపై నవాలుచేసి ధ్వజమెత్తిన చిన్నసోషలిస్టు దేశమైన క్యూబా ప్రాబల్యాన్ని, పలుకుబడిని బలహీనపరుచుటతో ఆర్థిక, సైనిక, మారణాశక్తులు కలిగిన ఒక పెద్ద సామ్రాజ్యవాదుల దేశం, జయప్రదం కాలేకపోయింది. అమెరికా బలహీనత, క్యూబా విషయంలో తేలిపోయింది. సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలు పన్నినా, విప్లవోద్యమ నాయకులను హత్యచేయడానికి ఎంతమంది కిరాయి మనుష్యులను ఉపయోగించినా అమెరికా ఖండంలో యిప్పటికీలేదు. లాటిన్ అమెరికాలో విప్లవోద్యమ వ్యాప్తికి క్యూబా ప్రధాన కారణమని, అమెరికా క్యూబాను నిందించి నేరం మోపింది. తనదాను సిద్ధాంత, సాంఘిక సంఘర్షణలు ఏ ఒక్కదేశానికి పరిమితమైలేవు, దేశ సరిహద్దులు దాటి, విశ్వవ్యాపిత సంఘర్షణలుగా రూపొందాయి. ఆర్థిక, సైనిక శక్తి వున్నప్పటికి పాత సామాజిక వ్యవస్థ బాల బలహీనంగావుందని అమెరికా సహితం అంగీకరించక తప్పకలేదు, కాలం తీసిన పాత పెట్టుబడిదారీ వ్యవస్థపై నవాలుచేసి ధ్వజమెత్తిన చిన్నసోషలిస్టు దేశమైన క్యూబా ప్రాబల్యాన్ని, పలుకుబడిని బలహీనపరుచుటతో ఆర్థిక, సైనిక, మారణాశక్తులు కలిగిన ఒక పెద్ద సామ్రాజ్యవాదుల దేశం, జయప్రదం కాలేకపోయింది. అమెరికా బలహీనత, క్యూబా విషయంలో తేలిపోయింది. సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలు పన్నినా, విప్లవోద్యమ నాయకులను హత్యచేయడానికి ఎంతమంది కిరాయి మనుష్యులను ఉపయోగించినా అమెరికా ఖండంలో వెలిగించిన విప్లవజ్యోతి దేదీప్యమానంగా ప్రకాశిస్తూనే వుంది.

కరిబియన్ సంక్షోభం

కరిబియన్ సంక్షోభం ఫలితంగా ఏర్పడిన క్లిష్టపరిస్థితుల తరువాత క్యూబాతో అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించినంతవరకు ఏమి జరుగుతూవుందో తెలిసికొనడం అవసరం. క్యూబాలో సాంఘిక పరిస్థితులు మారాయి. కొన్ని వర్గాలకు ముఖ్యంగా అమెరికాలో అధికారంలోనున్న వర్గాలకిది యిష్టంలేదు. ఆ వర్గాలు సహనం మానడానికి తిరస్కరిస్తూ వున్నాయి. విముక్తి పుద్యమాల ఎత్తు, మైత్రిలో నుండని విధానమే అంతర్జాతీయ సంఘర్షణలకు మూలంగా వుంది, క్యూబాను రక్షించుకుండా చేయలేనేదీ లేదని సోషలిస్టు రాజ్యాలు స్పష్టపరచాయి. దురాక్రమణ విధానంవల్ల కలిగే భయంకర ప్రమాదాలను అమెరికా ప్రభుత్వం గుర్తించింది. భారీ ఎత్తున మారణాయుధాల సంఘర్షణ నివారించడం జరిగింది.

క్యూబా సంక్షోభంనుండి నేర్చుకొన్న పాఠాలు, ప్రపంచ ప్రజాభిప్రాయంమైగా, రాజకీయవేత్తలపైన లేదనుకొనుట పొరపాటు మానవజాతి నేర్చుకొనే ప్రధాన గుణపాఠం- వర్తమాన యుగప్రధాన లక్షణం - పెట్టుబడిదారీవిధానంనుండి, సోషలిజంవైపుకు పరిణామం చెందడం, పాత సామాజికవ్యవస్థ స్థానాన్నే నూతన వ్యవస్థ ఆవిర్భవించడం, వలసవిధానం అంతమొందడం పాత సామాజిక విధానాలకు అలవాటుపడ్డవాళ్ళు, విప్లవోద్యమాలను అయుధాలతో అణచివేయడం, విప్లవ ప్రతిఘాతశక్తులను ఎగుమతిచేయడం శాంతి, అభ్యుదయాలకొరకు పోరాడే శక్తుల దృఢతరమైన సమిష్టి కార్యాచరణద్వారా ప్రపంచంలో ఏర్పడిన ప్రయోజనాన్ని మొగ్గలోనే త్రుంచివేయవచ్చు.

వియత్నాం పోరాటం

ప్రస్తుత ప్రపంచ దృష్టి వియత్నాంపై కేంద్రీకరించబడింది. ఇక్కడ తగాదాకు మూలమేమిటి? అ తగాదా యింత తీవ్ర రూపం ధరించడానికి కారణమేమిటి? వియత్నాంలో జరుగుచున్న సంఘర్షణ యాధృచ్ఛిక సంఘటన కాదు. 17 వ సమాంతర రేఖ కేవలం ఉత్తర, దక్షిణ వియత్నాంలకు మధ్య సరిహద్దు రేఖ మాత్రంకాదు. ఇది రెండు ప్రపంచాల మధ్య సరిహద్దు రేఖ. రెండు విభిన్న వ్యవస్థల మధ్య గీసిన రేఖ యిది. ఒక వ్యవస్థ ప్రపంచానికి అవారమైన అవకాశాలను కలిగిస్తూ వుంది. రెండవ వ్యవస్థ నైతిక పతనానికి చిహ్నంగా నిలచివుంది. పాత సామాజిక వ్యవస్థను పట్టుకొని వ్రేలాడే అమెరికన్ సామ్రాజ్యవాదులు, వారి సాయుధ దళాలను దక్షిణ వియత్నాంనుంచి, ఉపసంహరించుకొన్నట్లయితే, దక్షిణవియత్నాంలో తమవ్యవస్థను తానే నిర్ణయించుకొంటుంది. ప్రజాస్వామిక ప్రాతిపదికమీద ఉత్తరవియత్నాం సోదరులతో కలిసి పోతారని వారికి తెలుసు. 1954 లో ప్రజాస్వామిక సమైక్యత కొరకు, ఎన్నికలు జరుపుట కొరకు కావలసిన పద్ధతులు, జెనీవా ఒడంబడిక సూచించింది. కాని "అమెరికన్ ఉద్ధారులు" ఆ ఎన్నికల ప్రణాళికను భగ్నపరచారు. జాతీయ విముక్తి సమర సమితి నాయకత్వాన దక్షిణవియత్నాం ప్రజలు ఎన్నికలను నుముఖత చూపారు. కాని ప్రజాభీష్టాన్ని అణచివేయడానికి, అమెరికా మిలిటరీ శక్తిని కేంద్రీకరించింది. ప్రజలపై నేపాలం బాంబులు విసిరింది. కమ్యూనిస్టుల 'దురాక్రమణ విధానాన్ని' అరికట్టుటకే తామే నిధంగా జోక్యం కలుగజేసుకోవాల్సి వచ్చిందని, ఎదరికి సబ్బచెప్పడంగాని. ఎదరిని ఒప్పించడంగాని అమెరికా చేయలేక పోతూవుంది.

జోక్యందార్లకు అన్నీ వున్నాయి. జెట్ విమానాలు, నాపాల బాంబులు, టాంకులు, యుద్ధనౌకలు వున్నాయి. కాని వియత్నాంలో తమ సైన్యాలమంచే హత్యామాత్రం లేదు. వియత్నాం ప్రజలపై తమ అభీష్టాన్ని బలవంతంగా రుద్దేహక్కు మాత్రం లేదు.

దక్షిణవియత్నాంలో హెన్రీ కాబెట్‌లాడ్ అమెరికా దాయదారిగా వున్నాడు. వియత్నాంలో సాగించే యుద్ధాన్ని 'పట్టబడ్డమైన యుద్ధంగా చేయుటకు అవకాశాలున్నాయా? అని అడిగితే లేవని సమాధానం చెప్పాడు. వియత్నాంలో మన లక్ష్యం లేమిట్టి? అని హైలెత్తి, ఉభయులు కలిసి సమిష్టిగా అత్మత్తితో, ప్రపంచ శాంతిని, ప్రజల స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి కంకణం కట్టుకుంది. యుద్ధాన్ని నివారించింది.

యుద్ధాన్ని నివారించడం అసాధ్యమని కొంతమంది వాదన. సాధ్యమని కొంతమంది వాదన. సామ్రాజ్యవాదం స్వభావం మారిందని ఏ ఒక్కరు వాదించడంలేదు. అసలు విషయంఏమంటే సామ్రాజ్యవాదులస్వభావం కాదు. అంతర్జాతీయ బలాబలాలే అసలు సమస్య. ప్రపంచదేశాలలో నేడు సోషలిస్టు రాజ్యాల వ్యవస్థ ఒకటుంది. అది నానాటికి బలపడుతోంది. పటిష్టమవుతోంది. అందువల్ల సామ్రాజ్యవాద పాలకులు తమ పథకాలన్నిటిని అమలుపరచలేని స్థితి వస్తోంది. అంతేగాక ఏ రాజ్యమైనాసరి వెంటనే రాజ్యాలన్నీలు ఈ గ్రూపు బాల బలంగా వుంది. ఇది చూడ కొత్త లక్షణమే. యుద్ధ నివారణకు దోహదమిచ్చే మరొక విషయం ప్రపంచ ప్రజల శాంతి వాంఛ. ఇది ఒక బ్రహ్మాండమైన ఉద్యమ రూపం ధరించింది. ఇది పాలక వర్గాలమీద నిస్సందేహంగా కొంత ప్రభావం కలిగిస్తోంది.

యుద్ధాలులేని ప్రపంచాన్ని నిర్మించేందుకవసరమైన పరిస్థితులను సృష్టించవలసి కొంటే, ప్రస్తుత పరిస్థితిని మార్చవలసి వుంటుంది. పరస్పరవిశ్వాసం, అన్యోన్య అవగాహన పోటీ, యుద్ధ నివారణ, అన్నిదేశాల ప్రజల స్వాతంత్ర్యాన్ని గుర్తించడం - శాంతియుత సహజీవనానికి ప్రాతిపదిక. అంటే అసలు విస్మృతంగా వున్న సమస్యలను పరిష్కరించడం దీనికి ఆధారమన్నమాట. ఉదాహరణకు జర్మనీలో శాంతిసంధి చదువుకొనే సమస్య, బెర్లిన్‌ను ఒక కొత్త హోలాయిచ్చే సమస్య, జర్మన్ ప్రజాతంత్రరిపబ్లిక్‌ను గుర్తించే సమస్య, చైనా ప్రజారిపబ్లిక్‌ను ఐక్యరాజ్య సమితిలో చేర్చుకొనే సమస్య - ఈ సమస్య లన్నిటికి శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాల్సి వుంటుంది.

క్యూబా సంక్షోభంలో, అమెరికా ప్రభుత్వం అహంకారంగా, దాదాగిరితోనంగా వ్యవహరించింది. కవ్వించి రెచ్చగొట్టే మార్గమవలంబించింది. ఆ పరిస్థితులలో సోవియట్ నాయకులు ప్రశాంత చిత్తంతో మెలిగారంటే ఏ ఒక చిన్న దుర్యవల్ల కలిగే భయంకర ఫలితాలను పరిగణనలోకి తీసికొన్నారంటే, సమరానికి సిద్ధంకండన్న అమెరికన్ దురహంకార సవాలును లెక్కచేయలేదంటే, అత్యంత ప్రమాదకరమైన అక్షణాలలో శాంతిని కాపాడేందుకు న్యాయమైన రాజీ సూచనలు చేశారంటే వారి కుట్రాగ్రబుద్ధి లోకానికి వెల్లడయింది.

బరోపా భద్రతాసమస్య రెండవ ప్రపంచ యుద్ధానంతరం, రెండు దశాబ్దాలు గడచినప్పటికీ, ఇప్పటికి బరోపాలో దాని దుష్ట పరిణామాలు తుడిచి పెట్ట బడలేదు. జర్మనీశాంతి సంధి జరగలేదు. జర్మన్ సైనికవాదం, నాజీజం తిరిగి తల ఎత్తడానికి అవకాశం లేకుండా చేయుడమే, బరోపా భద్రతకు ప్రధానాంశమని సర్వత్రా అంగీకృతమైంది. బరోపా శాంతి పరిష్కారికి బరోపా ప్రజల ప్రత్యక్ష ప్రమాదకర పరిస్థితి ప్రస్తుతం అమెరికా అనుసరిస్తున్న విధానం వల్ల ఉత్పన్నమౌతున్నది. ప్రపంచపు మరో భాగంలో - వియత్నాంలో దురాక్రమణదారీ యుద్ధాన్ని కొనసాగిస్తున్నది అమెరికా పాలక వర్గాలు, పశ్చిమ బరోపాకు చెందిన తమ మిత్రదేశాలను తమ చెప్పు చేతల క్రింద నుంచుకొని, భేగోళిక విధానానికి పట్టం బరోపాను ఒకసాధనంగా వినియోగించుకొనడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి సహాయంతో, ఆ కూటమి ద్వారా నిర్మింపబడిన సైనిక యంత్రాంగంతో బరోపాలోని దేశాలను మరింత విస్తృతం చేయడానికి అయుధోత్పత్తి పోటీని యధావిధిగా కొన సాగించడానికి కృషి చేస్తున్నాయి. బరోపా ప్రజల భద్రతా ప్రయోజనాలకు విరుద్ధంగా అమెరికానేసలు బరోపాలో ఉండడమేమిటన్నారు. పశ్చిమ బరోపా దేశాలలో అమెరికా సైనిక స్థావరాలను నెలకొల్పడం, నూక్లియర్ అయుధాలను రాయలు రాయలుగా నిల్వచేయడం బరోపా తీరపు సముద్రాంతరాలకు జలాంతర్గాములను తరలించడం, మధ్యధరా సముద్రంపై అమెరికా ఆరవ నౌకా దళాన్ని పెట్టడం పరిస్థితులను ఉద్రిక్తపరుస్తున్నాయి.

బరోపా భద్రత సుస్థిరత్వానికి మొట్టమొదట కావలసినది సర్వసత్తాధికారాన్ని కలిగిన జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ సరిహద్దులతోనూ ప్రస్తుతపు బరోపా రాజ్యాలన్నిటి పోలెయిన, చెకోస్లోవేకియా సరిహద్దులను మార్పుచేయక పోవడం.

బరోపా శాంతి రక్షణలో ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్న జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్,

వేతనాల విషయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల వివక్ష పనికిరాదు

సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 3

ఒకే తరగతి కార్మికులకు ప్రయివేటు రంగంలో ఒక విధంగాను, ప్రభుత్వ రంగంలో మరొక విధంగాను వేతనాలు యివ్వడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమనీ అందుచేత ప్రయివేటు రంగంలో యిచ్చే జీతాలకు భిన్నమైన విధంగా ప్రభుత్వ రంగంలో వేతనాలు ఉండరాదనీ సుప్రీంకోర్టు నేడు తీర్పు చెప్పింది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు కార్మికుల వాదనను బలపరుస్తూ తీర్పు యిచ్చారు.

వేతనాలు నిర్ణయించడంలో పరిశ్రమను పెట్టుబడి ఎవరు పెడుతున్నారు, ఆ పరిశ్రమ లాభాలు ఎవరికి చెందుతున్నాయి అనే ప్రసక్తి లేదు. యజమాని ఎవరు అయినప్పటికీ, కార్మికులకు న్యాయమైన వేతనం యివ్వాలి.

అంతేకాక ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న కంపెనీలు, అవి కేంద్ర ప్రభుత్వానివి రాష్ట్ర ప్రభుత్వానివి అనే దృష్టిలో వేతనాల విషయంలో భిన్నమైన సూత్రములు అవలంబించితే అది వివక్షతకు పరిణత ప్రబల తార్కాణం కాగలదు.

అయా ప్రాంతాలలో ఒకే రకమైన పరిశ్రమలలో ఒకేరకమైన కార్మికులకు ఒకేరకమైన వేతనాలు యివ్వడం పారిశ్రామికాభివృద్ధికి ఎంతో తోడ్పడగలదని ఈ తీర్పులో తెలియజేశారు.

ప్రయివేటు రంగానికి అనుసరించే అప్రుడికేషన్ సూత్రాలు ప్రభుత్వ రంగంలో నిర్దిష్ట సంస్థల రూపంలో ఉన్న వాటికి వర్తిస్తాయని ప్రధాన న్యాయమూర్తి తమ తీర్పులో తెలిపారు.

పూనా సమీపంలోని పింప్రి క్రిమి సంహారక ఔషధాల ఫ్యాక్టరీ అప్పీలును కొట్టివేస్తూ పారిశ్రామిక ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పును అమోదించుచూ సుప్రీం కోర్టు ఈ తీర్పు యిచ్చింది.

కార్మికుల ఉద్యోగ విరమణ వయస్సు 58 నుండి 60 వరకు పెంచుతూ సుప్రీంకోర్టు కార్మికుల తరఫున పెట్టుకొన్న మరొక అప్పీలుపై తీర్పు యిచ్చింది.

ఆర్. ఎం. ఎస్. ఉద్యోగుల జీతాల నిరాకరణ

విజయవాడ, అక్టోబరు 3

ఆర్. ఎం. ఎస్. కు చెందిన యువ సిబ్బంది జీతాల నిరాకరణోద్యమంలో పూర్తిగా పాల్గొన్నారు. కొంతమంది యీ సమ్మె జయప్రదం కాకుండా చేయటానికి విఫలయత్నం చేసినా చేశం మొత్తంపైన జయప్రదంగా జీతాలను నిరాకరించారని అధ్యక్షులు శ్రీహోహాన్ రషీద్ ప్రకటించారు.

విశాఖపట్నంలో కేంద్ర ఉద్యోగుల జీతాల నిరాకరణ

విశాఖపట్నం, అక్టోబరు 3

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమస్యల పట్ల పురస్కరించుకొని విశాఖపట్నంలోని తంతి తపాలాశాఖ ఉద్యోగులు, ప్రాంతీయ ఆహార శాఖాధికారి కార్యాలయ ఉద్యోగులు ఇతర కేంద్ర ప్రభుత్వోద్యోగులు యీనెల 1వ తేదీన జీతాలు నిరాకరించారు. పైఉద్యోగులు నేడు జీతాలు తీసుకున్నారు.

బందరులో

బందరు, అక్టోబరు 3

బందరు పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 1వ తేదీన జీతాల నిరాకరణ వుద్యమంలో భాగంగా నిరసన ప్రదర్శనను నిర్వహించారు. పోస్టు, టెలిగ్రాఫ్‌శాఖలోని వారందరు పోస్టు మాస్టరు, మరొకరు మినహా, మిగిలిన వారంతా పాల్గొన్నారు. (పి. వి.)

ఇండోనేషియాలో విద్యార్థుల, సాయుధ బలాల సంఘర్షణ

జకార్తా, అక్టోబరు 3

ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో శుక్రవారం అలజడిపైన సాయుధ దళాలకు చెందిన మంది యువకులకు, యువకులకు జరిగిన పోరాటంలో, 40 మంది విద్యార్థులు నేలగాయపడ్డారు.

సాగర్ యూనివర్శిటీ మూసివేత

విద్యార్థుల ప్రదర్శనల సాయితో

భోపాల్, అక్టోబరు 3

ఇర్వుడుకు 90 మైళ్ళ దూరంలో ఉన్న సాగర్ యూనివర్శిటీ నిరవధికంగా మూసివేశారు. సమ్మెకారి విద్యార్థులు తీవ్రమైన ప్రదర్శనలు జరిపినందున ఈ నిర్ణయం మూసివేసినట్లు అధికారికంగా తెలుస్తోంది. యూనివర్శిటీ హాస్టళ్లలోనున్న విద్యార్థులను కూడా ఖాళీచేసి వెళ్ళిపోవలసిందిగా లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీచేశారు. సాగర్ జిల్లాలో ఇతర విద్యాలయాలు మామూలుగానే పనిచేస్తున్నాయి. నేడు ఎటి పరీక్షలు జరగలేదు. అక్టోబరు 14 వ తేదీన మళ్ళీ పరీక్షలు జరిగేటట్లు అక్టోబరు 7 వరకు వాయిదా వేయబడినవి.

వచ్చే నవంబరులో సోవియట్ ప్రధాని కోసిగిన్ భారత పర్యటన

మాస్కో, అక్టోబరు 3

వచ్చే నవంబర్ చివరలో సోవియట్ ప్రధాని కోసిగిన్ భారతదేశంలో అధికార పర్యటన జరుపుతారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మాస్కో పర్యటనను పురస్కరించుకొని కోసిగిన్ ఈ పర్యటన జరుపుతారు. ఆయన 7 రోజులపాటు భారతదేశంలో వుంటారు.

మాస్కో న్యూయార్క్‌ల మధ్య విమాన సర్వీసు

వాషింగ్టన్, అక్టోబరు 3

న్యూయార్క్, మాస్కోలమధ్య వాణిజ్య విమాన సర్వీసు ప్రారంభించవలసిందిగా 1961లో చేసుకొన్న ఒప్పందాన్ని అమలు జరపడానికి ఉభయదేశాలు అంగీకరించాయని అమెరికా ప్రకటించింది.

ద. రొడీషియాకు పార్సెళ్ల రవాణా నిలుపుదల

భారత ప్రభుత్వం ఉత్తరువు

న్యూఢిల్లీ, అక్టోబరు 4

దక్షిణ రొడీషియాకు పోస్టల్‌పార్సిళ్ళు పంపే యేర్పాటును తాత్కాలికంగా నిలిపివేస్తూ భారతప్రభుత్వం నేడు ప్రకటించింది.

అయితే, పుస్తకాలు పంపడం, తెప్పించుకోవడం మాత్రం జరుగుతుంది.

పంజాబ్‌లోని అనేక నగరాలలో హర్తాళ్

పంజాబ్ వ్యాపార మండలిచే

అంబాలా, అక్టోబరు 3

వస్తువులపైప్రభుదళలోనేఅమ్మకంపన్నుని వెయ్యాలనీ, అమ్మకంపన్నుధెల్లించేవారి విజ్ఞప్తులనువినడానికి ఒక ట్రిబ్యునల్‌నుఏర్పాటుచేయాలనీ రాష్ట్రపతి పాలన కొనసాగిన రోజులలో అనేక వస్తువులపై అమ్మకంపన్ను పెంచినందుకు, అమ్మకం పన్నులు వేసినందుకు నిరసనగా, పంజాబ్ వ్యాపార మండలి ప్రారంభించిన ప్రత్యక్షకార్యాచరణ సందర్భంగా ఈ రోజు పంజాబ్‌లో అనేక నగరాలలో పూర్తిహర్తాళ్ జరిగింది.

భూటాన్ ప్రాంతంలో చైనా చొరబాటు

భారత ప్రభుత్వ నిరసన పత్రం

న్యూఢిల్లీ, అక్టోబరు 3

భూటాన్ ప్రాంతంలోనికి, చైనా సైనికదళాలు చొచ్చుకవచ్చినందుకు భారత ప్రభుత్వం, చైనాకు ఒక నిరసన పత్రాన్ని పంపింది. న్యూఢిల్లీలో వున్న చైనా రాయబార కార్యాలయానికి ఈ పత్రాన్ని అందచేశారు.

భూటాన్ ప్రాంతంనుండి చైనా దళాలు ఉపసంహరించుకోవాలనీ సాంప్రదాయంగా వున్న భూటాన్ సరిహద్దును యికముందు ఉల్లంఘించవద్దని భారత ప్రభుత్వం తన పత్రంలో డిమాండు చేసింది.

దక్షిణ చుంబీ ప్రాంతంలో చైనా టిబెట్ ప్రాంతానికి భూటాన్‌కువున్న సాంప్రదాయక సరిహద్దులను దక్షిణంగా వున్న పచ్చిక మైదానంలోనికి చైనా దళాలు చొచ్చుకవచ్చాయని భారత ప్రభుత్వం తన పత్రంలో తెలిపింది.

ఈ పత్రంలో యిలావుంది:

"ఈ ప్రాంతం సాంప్రదాయకంగా, భూటాన్‌కు చెందింది."

సహజ సిద్ధమైన సాంప్రదాయక సరిహద్దులను కాదని చైనా యింతవరకు చెప్పలేదు. చొచ్చుకవచ్చిన ప్రాంతంలో దాటంగా నుండి సింధేలాలోపరకు ప్రవహించే నదీ ప్రవాహం ఈ సరిహద్దు వున్నది. భూటాన్ ప్రాంతంలోనికి చొరబడిన చైనా దళాలు టిబెట్టు పనుపుల మేపేందుకు ఈ ప్రాంతంలో వున్నామని చెప్పారు. అయితే యింతవరకు మనుషులవారు లక్ష్య పెట్టలేదు."

గత మాసంలో అనేకసార్లు భూటాన్ సరిహద్దులో దొరలాట్లు చేశారు. తమ ప్రాంతంలో దొరబడిన మామూలువారిని చైనాకు పట్టిస్తే చేయాలని, భూటాన్ భారతదేశానికి తెలియపరచింది.

అగాతా క్రిస్టీ నవలలు కొనుగోలుచేస్తూ ప్రాసిన ఒక రాయల ప్రదర్శనను నిరసనగా బ్యాంగ్‌హాంలో పాల్గొన్నారు. భారీయులు ప్రదర్శన జరిపారు.

* * *

సిలోన్ రేడియోను నిర్వహించేందుకు ఒక కార్పొరేషన్ యేర్పాటు చేస్తున్నారు.

విద్యార్థులపై పోలీసు కాల్పులకు ఏకసభ్య కమిషన్ సమర్థన

బిహార్ విద్యార్థి ఆందోళనపై హైకోర్టు న్యాయమూర్తి అభిప్రాయాలు

పుపనేశ్వర్, అక్టోబరు 3

1964 సెప్టెంబరు, నవంబరు మాసాల్లో ఒరిస్సాలో జరిగిన విద్యార్థి ఆందోళనోద్యమాన్ని అణచివేసేందుకు బలప్రయోగంకావించడం సమర్థనీయమేనంటూ విద్యార్థిఆందోళనలపై విచారణను ఏర్పాటుచేయబడిన ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎన్. బిర్యన్ ఏకసభ్య కమిషన్‌గా వ్యవహరించారు.

విద్యార్థుల ఆందోళనోద్యమానికి ప్రతిపక్ష రాజకీయపార్టీలు మాత్రం కారణమని తమ ప్రసంగాల ద్వారా, పత్రికా ప్రకటనలద్వారా రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థులను రెచ్చగొట్టారని ఆ నివేదికలో పేర్కొన్నారు.

కళాశాల ప్రమేయంలోనూ, పరీక్ష విధానంలోనూ వున్న అవకతవకలకోసమే, విద్యావిధానంలోని పెక్కు లోపాలు, అధ్యాపకసిబ్బంది కొరత, ఇవన్నీ విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం పెరగటానికి తోడ్పడ్డాయని పేర్కొన్నారు.

కటక్‌లో రేడియోషాపు యజమాని ఒకరు ఒక అమాయకుని మోసం చేస్తుండగా, ఒక విద్యార్థి ఆ కార్యం కల్పించుకోవటంతో సంఘటన ప్రారంభమైంది. పోలీసు రంగంలో ప్రవేశించి కాల్పులు జరిపి ముగ్గురు విద్యార్థులను చంపేశారు. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా అల్లరులు విద్యార్థులు ఆందోళనోద్యమాన్ని సాగించారు.

విద్యార్థులపట్ల ప్రభుత్వం మెతకగా వ్యవహరించడంవల్ల మాత్రమే, విద్యార్థులు దక్షత ప్రదర్శించారని చెప్పడం జరుగుతున్నదంటూ, హైకోర్టు న్యాయమూర్తి బిర్యన్ తన నివేదికలో విద్యార్థుల ఉద్యమాలను అణచివేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు గైకొనాలని, తరోక్షంగా సూచించారు.

రాష్ట్రం మొత్తంమీద కొన్ని కళాశాలల ప్రిన్సిపాల్లు అధ్యాపకులు విద్యార్థులను శాంతి పరచటానికి కృషి చేశారు తప్పితే, మొత్తంమీద అధ్యాపక వర్గం ఈ ఉద్యమ సందర్భంగా విద్యార్థులను అదుపులో పెట్టటంలో ఎలాంటి ప్రత్యేకపాత్రను నిర్వహించలేకపోయిందని, న్యాయాధికారి అధ్యాపకులలో అత్యధికులు విద్యార్థుల గౌరవాభిమానాలకు పాత్రులైనవారు కాదని, విద్యార్థులను అదుపులోపెట్టే ధైర్యసాహసాలు వారికి లేవని ఆ నివేదికలో పేర్కొన్నారు.

సమస్యా పరిష్కారానికి ముఖ్యమంత్రికి విద్యార్థి నాయకులకు మధ్య ఒప్పందం కుదర్చటానికి కొంతమంది సాంఘిక నాయకులు తోడ్పడ్డారని, ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఉద్యమం అహింసాయుతమైనదేనని విద్యార్థినాయకులు పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వాన్ని స్తంభింప చేసేందుకు విద్యార్థులు, ప్రజలు పనిగట్టుకొని వ్యవహరించడం స్పష్టంగా ద్యోతకమైందని ఆ నివేదికలో పేర్కొన్నారు.

విద్యార్థి ఆందోళనోద్యమం తీవ్రస్థాయికి పోయేందుకు అక్కడుండి సెప్టెంబరువరకు రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ వాతావరణం దోహదంచేసిందని శ్రీ బిర్యన్ తన నివేదికలో పేర్కొన్నారు.

మెడికల్ కళాశాలలోని విద్యార్థి యూనియన్‌లోనూ, విద్యార్థులలోనూ, రాజకీయపార్టీలకు గణనీయమైన మద్దతుకలదని పున్నదనీ విద్యార్థి ఉద్యమం ప్రారంభం కానానే ప్రతిపక్షాలు ఆ ఉద్యమాన్ని తమ ప్రయోజనాలకు వినియోగించుకొన్నాయని ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఏకసభ్య కమిషన్ ముందు నివేదిక అందిన తర్వాత 1964 విద్యార్థి ఆందోళనోద్యమ సంవత్సరంగా పేర్కొన్న కేసులను ఉపసంహరించుకునే విషయమై ప్రభుత్వం చొరవ తీసుకుని పరిస్థితి ఉన్నట్లయితే ముఖ్యమంత్రి శ్రీ నీలమణిరాత్రాయ్ నేతృత్వంలోని ప్రభుత్వం,

శ్రీ సుధాకరరెడ్డి ఖండన

(1 వ పేజీ తరువాయి)

గోబెల్స్ కథలకంటె నీచంగా వున్నాయి.

అనేక రాష్ట్రాలలో ప్రత్యేకంగా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో పోలీసుల దౌర్జన్యకాండ మన ప్రభుత్వం ఫాసిస్టుహిట్లర్ ప్రభుత్వంలాగా వున్నదని తెలియచేయడానికి తార్కాణం.

ఉత్తర ప్రదేశ్‌లో, ప్రభుత్వం పోలీసుల ప్రజావ్యతిరేక విధానాలవల్ల, పాతవర దర్జల పట్ల ప్రజాతంత్ర ఉద్యమం గొంతునులిమి వేయబడినట్లు గోచరిస్తున్నది.

పోలీసులు, సాయుధబలగాల దాడులు, యింకా కొనసాగితే, విద్యార్థుల తమ, ప్రాథమిక హక్కులను సంరక్షించు కోవడానికి దేశవ్యాపిత ఉద్యమం ప్రారంభింపవలసి వస్తుంది.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో, ఒక కమిటీ యేర్పాటుచేయబడుతుందని, హోం మంత్రి నందా యిటీవల యిచ్చిన ప్రకటన వల్ల ఉపయోగంలేదు. విద్యార్థుల వెనుక స్వార్థపర వర్గాలున్నాయనీ, విద్యార్థులను సాంఘిక వ్యతిరేక శక్తులు ప్రోత్సహిస్తున్నాయని చెప్పడం ప్రభుత్వానికి పరిపాటి అయింది.

ఇలాంటి పచ్చిఅబద్ధాల ప్రకటనలు మానివేయాలి. ఏకమిటీనైనా యేర్పాటు చేసే ముందు విద్యార్థులపై బనాయించిన కేసులన్నింటినీ రద్దుచేయాలని ఆదేశాలివ్వాలి.

దేశవ్యాపితంగావున్న ఈ గందర గోళానికి కారణభూతమైన పోలీసు దెబ్బగొట్టే చర్యలను విచారించడానికి కేంద్ర న్యాయవాదిసంఘ సభ్యులతో ఒక కమిటీని వేయాలి. వాస్తవంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంటే, యిలాంటి దెబ్బగొట్టే ప్రకటనలను, చర్యలను వెంటనే అపివేయాలి.

రక్షణ పరిశ్రమ ఉద్యోగుల రిట్రెంచ్‌మెంటు

రద్దు చేయాలని రక్షణమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 3

హైదరాబాద్‌లోని, వివిధ రక్షణ పరిశ్రమలలోపనిచేస్తున్న 500మంది నీచు మెనేవారు, పారిశుద్ధ్య కార్మికులను రిట్రెంచ్‌మెంటు చేస్తూఇచ్చినఆదేశాలను రద్దుచేయాలనిరక్షణ మంత్రికి విజ్ఞప్తిచేస్తూ నిన్న యిక్కడ జరిగిన సభ్యుల తరగతి పారఉద్యోగులసంస్థ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

ఈరిట్రెంచ్‌మెంటును ప్రతిఘటించడానికి ఒక కార్యక్రమం రూపొందించడానికి యీ మాసాంతంలో, న్యూఢిల్లీలో, భారతదేశ వ్యాపితంగా, రక్షణ పరిశ్రమలలో పనిచేస్తున్న నాలుగవ తరగతి, పారకార్మికులు సమావేశం కావాలని, యీ యూనియన్ నిర్ణయించింది.

రాష్ట్ర ప్రజా సమర సమితి దళం విజయవాడ రానున్న సందర్భంగా అరోజు జరిగే సదస్సును జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శాసన సభ్యులు శ్రీ తమ్మిన పోతరాజు ప్రసంగిస్తూ, దేశంలో వివిధ రాష్ట్రాలలో జరిగిన బంద్‌లను ప్రస్తావిస్తూ, ఉమ్మడి శత్రువుపు వ్యతిరేకంగా ఒక లక్ష్యం కొరకు జరిగే ఈ పోరాటంలో సిద్ధాంత రాజకీయ విభేదాలు అడ్డుగా ఉండరాదని, బంద్‌ను విచ్ఛిన్నం చేయడానికి పాలకపక్షం అవలంబించే పద్ధతులను ఎదుర్కోవాలని అన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య మాట్లాడుతూ దేశంలో నేడు ప్రధానంగా ఆహార సమస్య తీవ్రంగా ఉన్నదని. ఈ బంద్ ప్రభుత్వానికి, బాధపడే ప్రజానీకం చేసేసవాలు అని తెలిపారు.

బంద్‌ను అణచడానికి ముందుగా ప్రభుత్వం కాల్పులను, అరెస్టులను వాడుకుంటే అది ప్రభుత్వానికి ఓటమి అని అన్నారు.

దర్భాంగాలో విద్యార్థులపై పోలీసు కాల్పులు

పాట్నా, అక్టోబరు 3

నేటి సాయంత్రం దర్భాంగాలోని మేలా గ్రౌండ్స్‌లో విద్యార్థి సమూహంపై పోలీసులు కాల్పులు జరిపి, ఒక విద్యార్థిని గాయపరచారని నేటిరాత్రి ఇక్కడ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

నేటి సాయంత్రం స్కూళ్ళనుండి, కళాశాలలనుండి విద్యార్థులు దర్భాంగా, లహరియాసరాయ్ ప్రాంతాలలో ఊరేగింపుజరిపి, జిల్లా మేజిస్ట్రేటు పట్టణమైన, నేటిఉదయం అస్పత్రిలో మరణించిన విద్యార్థి మృతదేహాన్ని తమకు వప్పగించవలసిందిగా డిమాండ్ చేశారు.

సెప్టెంబరు 30 న సమస్తిపూర్‌లో పోలీసు కాల్పుల్లో జరుపగా గాయపడిన విద్యార్థి నేటి ఉదయం దర్భాంగా అస్పత్రిలో మరణించాడు.

విద్యార్థి మృతదేహాన్ని వారి బంధువులు అస్పత్రికి తీసుకొని వెళ్ళారని జిల్లా మేజిస్ట్రేటు చెప్పారు.

ఆ తర్వాత విద్యార్థులు తిరిగి ఊరేగింపుగా వస్తున్న సమయంలో మేలా గ్రౌండ్స్ వద్ద ఉన్న పోలీసు పార్టీకి, విద్యార్థులకు సంఘర్షణ ప్రారంభమైంది.

హనుమాన్ విద్యార్థులపై 5 రౌండ్లు పేల్చారు, కాల్పుల్లో గాయపడిన ఒక విద్యార్థిని అస్పత్రిలో చేర్చారు.

సమస్తిపూర్, దర్భాంగాలలో పోలీసులు విద్యార్థులపై కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ఒక పత్రికా ప్రకటన చేసింది.

తంతి - తపాలా వాలీబాల్ అఖిల భారత పోటీలు

హైదరాబాద్, అక్టోబరు 4

ఇరవయ్యవ సారి జరుగుతున్న అక్టోబరు 7 వ తేదీనుండి తంతి తపాలా శాఖవారి సాంఘిక వాలీబాల్ పోటీలు ప్రారంభ మవుతాయి. పోటీలు 8 వ తేదీ వరకు జరుగుతాయి.

15 ప్రాంతాలనుండి పోటీలలో పాల్గొనడానికి తంతి-తపాలా వాలీబాల్ జట్లువస్తాయి. ఆంధ్రసర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ ఈ పోటీలను ప్రారంభిస్తారు.

మొదటి ఉదయం: రాజస్థాన్‌పై గుజరాత్; బరిస్సాపై మైసూరు, ఢిల్లీపై మద్రాస్ జట్లు పోటీ చేస్తాయి.

సాయంత్రం: పంజాబ్‌పై కేరళ, మధ్యప్రదేశ్‌పై పశ్చిమ బెంగాల్. ఉత్తరప్రదేశ్‌పై మైసూరు, మహారాష్ట్రపై అస్సాం జట్లు పోటీ చేస్తాయి.

అగ్ని బాధితుల నిరాహారదీక్ష విరమణ

జిల్లాకలెక్టరు హామీపై

విజయవాడ, అక్టోబరు 4

భాస్కరరావుపేట అగ్ని బాధిత కుటుంబాలకు మంజూరైన సహాయానికి బదులుగా కొంతమందికి ఇస్తానని జిల్లాకలెక్టరు వాగ్దానం చేసినందున నేటికి 4 రోజులుగా సాగుతున్న భాస్కరరావుపేట అగ్నిబాధితులనిరాహారదీక్ష నేటి ఉదయం 10 గంటలకు విరమణ అయింది.

భాస్కరరావుపేట కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు (స్త్రీయులు షేక్ పెదపాచా, బుట్టి హుజేర్యాలరావు, దాసరి లక్ష్మణరావు, ఎర్ర ఎల్లయ్య, ఎలకచర్ల రాములు, యం. వెంకటేశ్వర్లు ఈనెల 1 వ తేదీన నిరాహారదీక్ష ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే.

నేటి ఉదయం జిల్లాకలెక్టరు దీక్షకారులతో ఈ విషయాన్ని చర్చించి సహాయనిధిని కొద్ది రోజులలోనే యిస్తానని వాగ్దానంచేయగా, జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు దీక్షకారులకు నారంజరసం యివ్వడంతో నిరాహారవ్రతం విరమించారు.

వాడ్డు ప్రజానీకం దీక్షకారులను వాడ్డు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సాంబిరెడ్డి నాయకత్వాన ఊరేగింపులో తీసుకువెళ్ళారు.

గతంలో ఈ సమస్యపై అనేక వర్యాయాలు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ పట్టించుకోనందున గత్యంతరంలేక నిరాహారదీక్ష జరపవలసి వచ్చింది. (వి. వి.)

నల్లగొండ తాలూకా కమ్యూనిస్టుకార్యవర్గ సమావేశం

నల్లగొండ, అక్టోబర్ 3

నల్లగొండ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమై తాలూకాలో వచ్చే సాధారణ ఎన్నికల దృష్ట్యా పరిస్థితిని సమీక్షించింది. జిల్లా సమితికి కొన్ని ప్రతిపాదనలుచేయాలనితీర్మానించింది. ఈ సమావేశానికి శ్రీ ధర్మభిక్షం హాజరైనారు.

ఆంధ్రబంద్ సన్నాహాల కోసం ఫిర్కాల స్థాయిలో పార్టీ సర్వసభ్య సమావేశాలు జరిపిందాలని కూడా యీ సమావేశం నిర్ణయించింది.

యూరప్ ఉమ్మడి మార్కెట్లో చేరడానికి ఇజ్రాయల్ నిశ్చయం

బ్రస్సెల్స్, అక్టోబరు 4

అరబ్ రాజ్యాలు యూరప్ ఉమ్మడి మార్కెట్లో చేరడానికి నిశ్చయించి ఇజ్రాయల్ లాంఛనంగా దరఖాస్తుపెట్టింది.

ఇంతవరకు ఉమ్మడి మార్కెటుతో ఒక ఒప్పందంద్వారా ఇజ్రాయల్ వాణిజ్యసంబంధాలను కొనసాగించుకొంది. ఈ ఒప్పందం ఈ నెలాఖరో ముగుస్తుంది. కాని ఈ వాణిజ్య ఒప్పందం అశాంతం కల్గించడం వలన ఉమ్మడి మార్కెట్లో చేరడానికే ఇజ్రాయల్ నిశ్చయించింది.

రాష్ట్రమంతటా వ్యాప్తి

(1 వ పేజీ తరువాయి)

పకులను నియమించాలని, లేబరేటరీ సౌకర్యాలను, ఇతర సౌకర్యాలను తగిన విధంగా కల్గించాలనీ. మొదలైన తమ కోర్కెలం సాధనకు అలహాబాద్ విశ్వవిద్యాలయంలో అప్లయిడ్‌ఫిజిక్స్, టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లోని విద్యార్థులు నేడు నిరసన సమ్మె జరిపారు.

తమ కళాశాల విద్యార్థుల కోర్కెలను అధికారులచే అంగీకరింపజేసేందుకై సులభాస్కర్ ఆశ్రమ్ విద్యార్థి యూనియన్ ఆధ్వర్యాలు నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలను రెండురోజులపాటు మూసివేశారు.

లక్నో విద్యార్థులపై లాఠీఛార్జి జరపటాన్ని నిరసిస్తూ గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, సెయింట్ ఆండ్రూస్ కళాశాల విద్యార్థులు మెరుపు సమ్మె ప్రారంభించారు. మరికొన్ని కళాశాలలవద్ద పికెటింగ్ ప్రారంభించారు.

విద్యార్థులు ఆండ్రూస్ కళాశాలవద్దకు పోయి, కళాశాల ఆవరణ గేట్లన్నింటికీ తాళాలు వేశారు.

లక్నోకు 12 మైళ్ళ దూరంలో ఉన్న లక్కోటి కళాశాలవద్ద పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఒక విద్యార్థిపై కళాశాల అధికారుల వర్యతీసుకొన్నందుకు నిరసనగా సికందరాబాద్ డిగ్రీ కళాశాల విద్యార్థులు నేడిక్కడ 5 వ రోజు కూడా సమ్మె చేస్తున్నారు.

తొలి వార్తలు

కాన్పూర్, అక్టోబరు 3

లక్నో విద్యార్థులకు సానుభూతిగా, కాన్పూర్ కళాశాల సమీపంలో ప్రదర్శన జరిపిన విద్యార్థులపై నేడు పోలీసులు బాష్పవాయు ప్రయోగంచేశారు. విద్యార్థులు రాళ్ళు రువ్వినందునవల్ల, పోలీసులతో సహా ఏడుగురు గాయపడ్డారనిగూడా పోలీసులు ఆరోపిస్తున్నారు.

కాన్పూరులో వివిధ ప్రాంతాలలో విద్యార్థులపై పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు, మేజిస్ట్రేటు, ఇద్దరు పోలీసులు విద్యార్థులు రాళ్ళు రువ్విన ఫలితంగా గాయపడ్డారని, మేజిస్ట్రేటు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 14 శకటాలు నష్టమైనాయని గూడా చెప్పారు. 32 మందిని అరెస్టు చేశారని తెలుస్తున్నది.

ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులపై క్రిమినల్ కేసులను బనాయించారు

పటనంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్నదని. అయితే పరిస్థితి అదుపులోనే వున్నదని జిల్లా మేజిస్ట్రేటు ప్రకటించారు.

సభలు-సమావేశాలు

విజయవాడ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన అపోర అంబేద్కర సందర్భంగా 5 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు న్యూ ఇండియా సెంటరులో బహిరంగసభ జరుగుతుంది.

సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రభృతులు ప్రసంగిస్తారు.

తంగుటూరులో సభలు సమావేశాలు నిషేధిస్తూ, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఉత్తరువు జారీ చేశారు.

ప్రజా కార్యాచరణ సంఘ కార్యక్రమం మార్పు

(1 వ పేజీ తరువాయి)

ఈ సమావేశం కాసేపట్లో ప్రారంభమవుతుంది. ప్రతి ఎక్స్ నాయకునికీ, ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

ప్రజా కార్యాచరణ సంఘ దళాల పర్యటన కార్యక్రమం గూడా యీ క్రింది విధంగా మారింది:

తేదీ	మొదటి దళం	రెండవ దళం	మూడవ దళం
11—10—66	విజయవాడ	కొత్తగూడెం	—
12—10—66	ఏలూరు	ఖమ్మం	వరాహపట్టి
13—10—66	రాజమండ్రి	వరంగల్	తిరుపతి
14—10—66	సుబ్బారావు	కరీంనగర్	కడప
15—10—66	—	నిజామాబాద్	ఆదోని
16—10—66	కర్నూలు	నిడదవోలు	గుంతకల్
17—10—66	ప్రొద్దుటూరు	మెదక్	—
18—10—66	నెల్లూరు	ఘనపురం	అనంతపురం
19—10—66	—	నల్లగొండ	—
20—10—66	—	నాగార్జునసాగర్	—

టెండరు ప్రకటన

విజయవాడ తాలూకా బొడ్డపాడు గ్రామ పంచాయతీలో యీ దిగువ పనులకుగాను సీల్డు టెండర్లు గ్రామ సర్పంచ్‌గారిచే పంచాయతీ ఆఫీసువద్ద తే 12-10-66వ తేదీ సాయంత్రము 4 గంటల వద్ద తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 5 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ధరావతు చెల్లించని టెండర్లు తీసుకొనబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవలెను.

పని పేరు: బొడ్డపాడు పంచాయతీ ఆఫీసు మరమ్మతు ఆవరణకు కాంపౌండు గోడ కట్టుట.

ఎస్టిమేటు మొత్తం: రు. 2400/-

చెల్లింపవలసిన ధరావతు: రు. 120/-

సర్పంచ్, గ్రామపంచాయతీ,
పంచాయతీ ఆఫీసు, బొడ్డపాడు.
30—9—66.

స్టేట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ ఆఫీసు ఆంధ్ర ప్రదేశ్ హైద్రాబాద్

నోటిఫికేషన్

ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటులో అసిస్టెంటు మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్సు ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఖాళీల సంఖ్య:

ఆంధ్ర ఏరియాలో అసిస్టెంటు మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్సు-9 ఉద్యోగములు.

తెలంగాణా ఏరియాలో అసిస్టెంటు మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్సు - 4 ఉద్యోగములు.

దరఖాస్తులు స్వదస్తూరితో, స్టేట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ, హైదరాబాదు, హైద్రాబాద్ - 4

అనుమాన పిశాచంతో కళావేత్తలను అవమానించే చైనా 'రెడ్ గార్డుల' దుశ్చర్యలు

"కామ్‌సొ మొలస్కయా ప్రావ్దా" విలేకరి వివరణ

మాస్కో, అక్టోబరు 3

"సాంస్కృతిక విప్లవపు నేరస్తుల ఆటలాటలు" అనే శీర్షికతో "కామ్సొ మొలస్కయా ప్రావ్దా" సెప్టెంబర్ 27న చైనాలోని ఘటనల గురించి ఇలా వ్రాసింది:

"పిల్లలతోసహా పెకింగ్ వాసులంతా ప్రస్తుతం ఇండ్లపైనా, గేట్లపైనా నినాదాలు వ్రాయడానికిగాను ప్రత్యేకంగా పుస్కలంగా తయారుచేసిన రాళ్ళపైన పెద్ద పెద్ద నినాదాలు వ్రాయడంలో నిమగ్నమై ఉన్నారు. అక్షరాలకు సంకేతంగా ఉండే బొమ్మలతో నిలువునా గజాలకొలది ఈ నినాదాలు బంధిస్తున్నారు. ఇందులో కొన్ని నినాదాలు "యావత్తుపార్టీ సైనికత్వీయ పాంథాలి." "ప్రజలంతా సైనికులే అనే విధానాన్ని అమలుపరచండి.", "సా ద్రూ జ్ఞ వాదులు కాగితం పులులు", "చైర్మన్ మావో పెద్యోంత్లు బ్రతకాలి."

ఇండ్ల గోడలపై ఇదివరకు గాలికి చిరిగిపోయిన కరపత్రాల స్థానే కొత్త కరపత్రాలు అవసరమైనవి - అత్యవసరమైనవి వెలుస్తున్నాయి. "దాగియున్న నేరస్తులను పట్టుకోవాలి" అంటూ సర్క్యులర్లను జారీ చేసి వాటిని అతికించుతున్నారు.

చైనా ప్రజారిపబ్లిక్‌కు 17వ సంవత్సరం వచ్చినా కూడా ప్రతి చోటా "విప్లవ ప్రతీఘాతకులు" "మితవాద శక్తులు" అనే ఆరోపణలు ప్రతిధ్వనించడం ఆశ్చర్యంగా వుంది.

సైనిక పత్రిక "పీపింగ్ జిపావో" అనే దానిలో ఇటీవలపడిన ఒక వార్తను సంబంధించిన ఘటన చూద్దాం. "విప్లవ ప్రతీఘాత కార్యకలాపాలం"టూ ఆ పత్రిక ఇలా పేర్కొంది:

"పార్టీ వ్యతిరేకుడు, సోషలిస్టు వ్యతిరేకి జన హోలూ-టింగ్ సంగీత రంగంలో చాలకాలంగా ప్రముఖస్థానం వహించాడు. ఆయన పార్టీ వ్యతిరేక, సోషలిస్టు వ్యతిరేక పదాలను ఉచ్చరించాడు. పార్టీ వ్యతిరేక సోషలిస్టు వ్యతిరేకతువృగేయాలను పాడాడు. ఇపుడు అతను కప్పుకొన్న ముసుగును చింపివేయాలి. అతని కుట్రలన్నీ పూర్తిగా బట్టబయలు చేయాలి."

చైనాలో గొప్ప సంగీత విద్వాంసుడూ చాలా కాలంగా కమ్యూనిస్టుల ప్రముఖుని గురించి వ్రాసిన వ్యాసంలోని మొదటి వాక్యాలువి. ఈయన షాంఘైలో సంగీత కళాశాలకు డైరక్టరు కూడ. ఆయన ఇటీవల వ్రాసిన పాట "హ్వానాంచియాంగ్ నదిపై నిశీథి" అనే పాటను గురించి ఒకాయన "పరిశీలన" జరిపి ఇలా అంటున్నాడు: "సోషలిస్టు నిర్మాణాన్ని పొగిడే ముసుగు క్రింద హోలూ-టింగ్ దుష్టబుద్ధిరో విషాన్ని వ్యాపింపచేస్తున్నాడు."

"నేరస్థులైన బందిపోటులు"గా ఎందరి రచయితలను, నటీనటులను, ఫిలిం డైరెక్టర్లను, జర్నలిస్టులను, ఇంజనీర్లను ముద్ర వేశారో లెక్కించడం కష్టం. చైనా ప్రజా రిపబ్లిక్‌లోని అనేక రాష్ట్ర కమిటీలలో ప్రచార, సాంస్కృతిక, విద్యాశాఖలను నిర్వహించే నాయకులను విధ్వంసకరమైన ఈ నేరపు బిరుదులను తగిలించారు. చైనా సాంస్కృతిక కార్యకర్తలు, విద్యావేత్తలను నిందించడంలో "రెడ్‌గార్డులు" సంతృప్తి చెందడంలేదు.

వారి లెక్కలప్రకారం ప్రపంచప్రఖ్యాతి చెందిన మైకేల్ షోలకోవ్ కూడా "శుద్ధమైన బూర్జువా అహింసా వాదాన్ని ప్రచారం చేస్తున్న వ్యక్తి. పోరాటం కంటె లొంగిపోవడం మంచిదనీ శాంతి అనేది అత్యున్నత వరమనీ, అన్నిటి కన్నా జీవితం మహోత్కృష్టమనీ ప్రచారం చేస్తున్నదట "మానవునిపాట్లు" అని ఆయన వ్రాసిన కథ. "మహానాయకుడు, మహాబోధకుడు, మహా సైనిక నాయకుడు, మహానేత అయిన చైర్మన్ మావో" భావాలపై పని గట్టుకొని ఆకథ దాడిచేస్తున్నదని "జెన్మిన్ జిహ్‌పావో" వ్రాసింది.

షోలకోవ్ వ్రాసిన "మానవునిపాట్లు" గ్రంథాన్ని చదివిన ఏవ్యక్తినా, ఈ కథను గురించిపైన చెప్పిన పత్రికలో "పరిశీలన" జరిపిన వ్యక్తి మానవత అంటే పర్యయాలనాటి ద్వేషంతో కరుచుగట్టుకొని ఉన్నాడని స్పష్టమౌతుంది. ఈ విద్వేషాన్ని హోలు-టింగ్ తన పాటలలో బందించాడు.

యస్. యస్. పి. శాసన సభ్యునిపై దుండగుల దౌర్జన్యం

బీహార్ శాసనసభలో తీవ్రస్థాయిలో చర్చ

పాట్నా, అక్టోబరు 3

యస్. యస్. పి. శాసనసభ్యుడు శ్రీ రామ్ సేవక్ సింగ్‌పై కొందరు దుండగులు అర్ధరాత్రి రిక్షాఅపి దౌర్జన్యం చేసిన ఉదంతం నేడిక్కడ బీహార్ రాష్ట్రశాసనసభలో చర్చకు వచ్చి తీవ్రసందలనాన్ని కల్గించింది.

ఈ సంఘటనపై నేటి సాయంత్రం తీవ్ర ఉద్రిక్త వాతావరణంలో శాసనసభలో రెండు గంటలపాటు చర్చ జరిగింది

ఈ సందర్భంగా ఏర్పడిన గందరగోళంలో, సాధారణ పరిపాలనాశాఖ సహాయ మంత్రి శ్రీ నవల్‌కిషోర్ నిన్నా చర్చకు సమాధానమిస్తూ చేసిన ప్రసంగం, ఎవరికీ వినపడకుండా పోయింది. మంత్రి ప్రసంగిస్తున్నంతసేపూ, 'సిగ్గు-సిగ్గు' అంటూ ప్రతిపక్షసభ్యులు అడుగడుగునా అడ్డుపడాళ్ళు వేస్తూనే వున్నారు.

అంతకుముందు ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ కపిలదేవ్‌సింగ్ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ రామ్‌సేవక్ సింగ్‌పై కొందరు దుండుగులు అత్యాచారానికి పూనుకున్న ఘటనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.

శ్రీ రామసేవక్ సింగ్ సెప్టెంబరు 29 రాత్రి గం॥11.30 లకు పాట్నాగయ రోడ్డుపై రిక్షాలో వెస్తుండగా కొందరు దుండుగులు రిక్షాను చుట్టుముట్టి ఆపివేశారని శ్రీ కపిలదేవ్ సింగ్ చెప్పాడు. శ్రీ రామ్ సేవక్ సింగ్‌ను రిక్షాలో తీసుకొని వెళ్ళవద్దని రిక్షా డ్రైవర్‌ను అదేశించడం ప్రారంభించారని "ఈ శాసనసభ్యులు పట్టి దొంగలు. రిక్షా బాడుగకూడా ఇవ్వరు" అని దుర్భాషలాడారని ఆయన చెప్పాడు. దానిపై శ్రీ రామ్‌సేవక్ సింగ్‌ను, దుండగులను వాగ్వివాదం జరిగిందని. చివరకు దుండగులు శ్రీ సింగ్‌పై చేయిచేసుకొని ఆయన బట్టలను చించివేశారని శ్రీ కపిల్‌దేవ్‌సింగ్ చెప్పాడు.

ఆ తర్వాత శ్రీరామ్ సేవక్‌సింగ్ కొత్వాలీ పోలీసు స్టేషనుకు వెళ్ళారని, అక్కడవున్న పోలీసు అధికారి శ్రీ సింగ్ ఫిర్యాదును నమోదు చేయటానికి, తగు చర్య తీసుకోవటానికి నిరాకరించారని ఆయన చెప్పాడు.

'ఒక శాసనసభ్యునికే ఈ గతి పట్టితే, సాధారణ ప్రజల అవస్థలు ఇంక ఎలా వుంటాయో ఊహించుకోవచ్చు. అని ఆయన అన్నాడు.

'ఇది ఏదో ఒక శాసనసభ్యునిపై దాడి జరగటం మాత్రమేకాదు. సభా గౌరవంపైనే దాడిచేయటం ఈ ఘటనవల్ల నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారిపైన, అత్యాచారానికి పాల్పడిన దుండగులపైన, తగు చర్యలు గైకొనవలసింగా ప్రభుత్వాన్ని కోరుతున్నాడు' అని కపిల్ దేవ్‌సింగ్ అన్నాడు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ ప్రభుదయాళ్ మాట్లాడుతూ' ఇది నిస్సందేహమైన సంఘటన' అని అన్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరపాలని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు రుసిక్ ఖుర్షీ, వంద్రశేఖర్‌సింగ్, యస్. యస్. పి. సభ్యులు శ్రీయుతులు రామానంద్ తివారి, బిందేశ్వర్ ప్రసాద్‌పండిత్, పి. యస్. పి. సభ్యులు శ్రీ కాదుదేవ్ ప్రసాద్ సింగ్, జనసంఘ్ సభ్యులు శ్రీ జగదాంబ్ ప్రసాద్ యాదవ్, వాయిదా తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడలేక పోయిందని తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికలలో పోలీసుశాఖ నుండి సహాయం పొందేందుకై ప్రభుత్వ పార్టీ పోలీసు అధ్యాచారాలను ఏ మాత్రం కల్గించేయడం లేదని అన్నారు. ఈ సమస్యను ఏదో ఒక శాసనసభ్యునిపై దాడిగా మాత్రమే మాత్రకాదని, సభా ప్రతిష్ఠ సమస్యగాను శాంతి, భద్రతల సమస్యగానూ పరిగణించాలని వారు అన్నారు.

ఈనెలలోనే దక్షిణ రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం

అధికారులతో ముఖ్య మంత్రి చర్చలు

హైద్రాబాద్, అక్టోబరు 3

ఆహారవిధానానికి సంబంధించి వెంకటప్పయ్య కమిటి చేసిన సిఫార్సులను పై నర్పలు జరిపేందుకు యీ నెల 8 వ తేదీన మద్రాసులో జరుగనున్న దక్షిణాది రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంపై రాష్ట్రప్రభుత్వ వైఖరిని గురించి రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన మంత్రివర్గ సభ్యులతోనూ, అధికారులతోనూ, నేడు చర్చలు జరిపారు. సమావేశానికి హాజరయినవారిలో, రాష్ట్ర ఆహార పౌర సరఫరాల మంత్రి (శ్రీ రామచంద్రారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి, పౌర సరఫరాశాఖ ప్రధాన కార్యదర్శి తదితరులు వచ్చారు.

ప్రతిరాష్ట్రానికి, ప్రత్యేక ఆహార మండలం వుండాలనీ, ఆహార కార్పొరేషన్ ద్వారా ఆహార ధాన్యాల సంపిణీ జరగాలని శ్రీ వెంకటప్పయ్య కమిటీ సిఫార్సు చేసింది. ధరల నిర్ణయంపై గూడా యీ కమిటీకొన్ని సిఫార్సులు చేసింది. ముఖ్యమంత్రి, పౌర సరఫరా మంత్రి యీ నెల 7 న మద్రాసు వెడతారు.

అవినీతి చర్యలపై విచారణ సంఘం

ఎన్నికల ప్రణాళికలో జనసంఘం వాగ్దానం

కలకత్తా, అక్టోబరు 3

తాము అధికారంలోకివస్తే, అవినీతి చర్యలపై దర్యాప్తు జరిపేందుకు ఉన్నతాధికారులుగల ఒక కమీషన్ నెలకొల్పుతామని అఖిల భారత జనసంఘం తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది.

ఎన్నికల ప్రణాళికను రూపొందించేందుకై అఖిల భారత జనసంఘ కార్యవర్గం ఇక్కడ సమావేశమౌతున్నది.

ఎన్నికల ప్రణాళికలో కొంతభాగాన్ని నిన్న ఇక్కడ కార్యవర్గం విడుదల చేసింది.

ప్రజా ప్రతినిధుల ప్రవర్తనకు సంబంధించిన నియమావళిని రూపొందిస్తామని, రాజకీయ స్థాయిలో అవినీతిని రూపుమాపేందుకు, ప్రత్యేక చట్టాన్ని తీసికొని వస్తామని ఆ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

మాజీమంత్రులు, ఉన్నతాధికారుల ఆస్తిపాస్తులపై దర్యాప్తు జరిపేందుకు విచారణ సంఘాన్ని ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తులో కూడా, మంత్రుల ఉన్నతాధికారుల ఆస్తిపాస్తులపై ఇలాంటి విచారణ జరుపుతూ వుంటామనీ ఎన్నికల ప్రణాళికలో జనసంఘం వాగ్దానం చేసింది.

ఒకవైపున అవినీతి, అసమర్థత కన్పడుతున్నదని మరొక వైపున, చాలీచాలని ఆదాయాలవల్ల, పనిపరిస్థితులపట్ల ఉద్యోగులలో ఆందోళన, అసంతృప్తి ద్యోతకమౌతున్నదని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వోద్యోగులకు, స్థానిక సంస్థలలో పని చేసే ఉద్యోగులకు వేతనాలు, ఆదాయం సమానంగా వుండేట్టు చూస్తామని ఉద్యోగుల సాధక బాధకాలను తీర్చే విషయంలో బ్రిటిష్ పైట్లీ కౌన్సిల్ పద్ధతిని అనుసరిస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

వియత్నాం సంభాషణల్లో విడిగా వీత్‌కాంగ్‌కు ప్రాతినిధ్యం

కలించక తప్పదని బ్రిటిష్ విదేశాంగశాఖమంత్రి ప్రకటన

బ్రైటన్, అక్టోబరు 4

వియత్నాం సమస్యపై జరిగే చర్చలలో పాల్గొనేటట్లు దక్షిణ వియత్నాం ఉత్తర వియత్నాంగను విడిగా ప్రాతినిధ్యం కల్పించవలసి వుంటుంది అని బ్రిటిష్ సూచన విదేశాంగ మంత్రి కార్నిబాన్, పదవీ స్వీకారం చేశాక మొన్న రాత్రిచేసిన తన తొలి ప్రకటనలో కోరాడు.

ఈ సూచన వైఖరిని లేబర్‌పార్టీ కార్యవర్గం ఆమోదించింది.

ఇప్పటి వరకు బ్రిటన్ అమెరికాల నాయకులు, వియత్నాం శాంతి సంప్రతింపుల్లో వియత్నాంగ్ అభిప్రాయాలు వెల్లడికావడానికి అవకాశం కల్పించేందుకు చిక్కేమీ వుండదని మాత్రమే చెబో సాధారణగా చెబుతూ వుండేవారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ సూచన వైఖరి తీసుకున్నందువల్ల, వియత్నాంలో ప్రతిష్టంభనకు కారణమైన ఒకముఖ్యఅంశం తొలగిపోతుందని యిక్కడ రాజకీయవర్గాలు వ్యాఖ్యానిస్తున్నవి

బ్రౌన్ చేసిన యీప్రకటన, బ్రిటిష్‌వారు వియత్నాం విధానంలో ఒక ప్రధానమైన మార్పునే సూచిస్తూ వుందని వారు అంటున్నారు.

వాషింగ్‌టన్‌లో విద్యుచ్ఛక్తి కార్మిక సమ్మె

వాషింగ్‌టన్, అక్టోబరు 3

తమ యూనియన్ నాయకుల హితవుమీ, వియత్నాంయుద్ధ కృషికి అవరోధం ఏర్పడితే పూడుకునేదిలేదని అధ్యక్షుడు జాన్సన్ చేసిన బెదిరింపులను లక్ష్యపెట్టకుండా వాషింగ్‌టన్ నగర విద్యుత్ సరఫరా సంస్థకు చెందిన కార్మికులు 15 వేలమంది నేడు సమ్మెప్రారంభించారు.

విద్యుచ్ఛక్తి సరఫరాకంపెనీలతో తాము చర్చించుకొనే ఒప్పందాలలో కరువుభత్యం గురించిన ఒక అంశంకూడా చేర్చబడాలని వీరి యూనియన్ కోరుతూవుంది.

నిన్న అధ్యక్షుడు జాన్సన్ యూనియన్ నాయకులతో మాట్లాడాడు. వారు ఆయన సమాధానానికి అంగీకరించి, యీ కోర్కెను వదులుకుంటున్నామనీ, నేటినుండి జరగవలసిన సమ్మె ప్రతిపాదననుకూడా విరమించుకుంటున్నామనీ ప్రకటించారు!

తమ నాయకుల లొంగుబాటును కార్మికులు తీవ్రంగా నిరసించారు. నిన్న అర్ధరాత్రి నుండి సమ్మెకు వున్నక్రమించారు.

రాజధానిలో ప్రారంభమైన కొద్ది గంటల్లోనే యీ సమ్మె మరో నాలుగు పెద్ద నగరాలకు వ్యాపించింది.

జమ్మూ కాశ్మీర్ శాసనసభలో తమను తమ్మల్ కాన్ఫరెన్సు సభ్యులుగా పరిగణించాలని స్పీకరుకు లేఖరాశారు.

భువనేశ్వర్‌లో ఇంగ్లీషు వ్యతిరేక ఉద్యమం

యస్.యస్.పి కార్యకర్తలచే సైన్ బోర్డుల తొలగింపు

భువనేశ్వర్, అక్టోబరు 3

ఇంగ్లీషును రద్దుచేయాలని గాంధీజీ జయంతి సందర్భంగా, ప్రారంభించిన ఉద్యమంలో భాగంగా నేడు, సంయుక్త సోషలిస్టు పార్టీకి చెందిన, సమాజ్‌వాది యువజన సభా సభ్యులంటిస్తు రాష్ట్ర సచివాలయం, రాజ్‌భవన్ తదితర అధికారుల భవనాల ముందువున్న ఇంగ్లీషు సైన్ బోర్డులను తొలగించారు. కొన్నిబోర్డులను తారు పూశారు.

ఈ ఉద్యమం యింకా కొనసాగుతుందని వాలంటీర్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ముఖ్యమంత్రి అధికార నివాసగృహం ముందువున్న ఇంగ్లీషు సైన్‌బోర్డును గూడా వారు తొలగించి వేశారు.

గణపేశ్వరందాడి

(2వ పేజీ తరువాయి)

పార్టీవారి వాదనకు గురిఅయినవారికి శక్తివంతమైన రక్షణ ఇవ్వడంలో విఫలమైనందున వారు జడిసిపోయి లొంగిపోయారు. అందువలన ఆ పార్టీ నాయకత్వానికి భీతావహం కలిగించే తమ రక్షకాలు పద్ధతులు సత్ఫలితాలిస్తున్నాయనే గురికుదిరి మిగిలినప్రాంతాలలోనూ ముఖ్యంగా తాడు మెకాలిటీగావున్న గ్రామాలలో మైనారిటీ రాజకీయ పక్షాలమీద దాడులు, లూటీలు స్త్రీల హింసను, సాముదాయక జరిమానాలు విధించడంలాంటి ప్రతి అకృత్యమునేసి, ప్రభుత్వమను అనేవిలేదు. ఒకవేళ పున్నా కేసులు, కోర్టులు ప్రజలను రక్షణ కలిగించడంలేదని భయ భ్రాంతి కలుగచేయటం రాజకీయ విధానంగా చేపట్టారు. తమ అనుచరులచే ప్లాను ప్రకారం గ్రామాలలో దాడులు చేయించటం. నాయకులు పోలీసు స్టేషన్ల ఎద్ద తిరుగాడటం. ఆ విధంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా కదలికలేకుండా చేయగల్గుతున్నారు.

పోలీసు కేసులు ఏమీ చేయలేవనీ తన్ని, కేసులు ఎత్తివేసు కొనేట్లు చేస్తామని మార్క్సిస్టు కమ్యూనిస్టు కార్యకర్తలు ఇప్పుడు బాహాటంగా చెప్పుతున్నారు. వుదాహరణకు 1—10—66 వ తేదీన తాము కొట్టివధచేసిన శ్రీ దేశాల్ భాస్కరరావును ది 2-10-66 తేదీ సాయంత్రం 3 గంటలవరకు 8 మైళ్ళ దూరంలో వున్న అవనిగడ్డ హాస్పిటలుకు పోలీసులు వెళ్లినా తీసుకువెళ్ళకుండా మార్క్సిస్టు కమ్యూనిస్టులు అడ్డగించారంటే రొడీయిజం ఏస్థాయిలో వున్నదో, యీ తాలూకాలో ప్రజలను రక్షణ కల్పించటంలో ప్రభుత్వ యంత్రాంగం ఎంత నిర్వీర్యమై పోయిందో వూహించవచ్చు.

ఏవిధ రాజకీయపార్టీలు తమ కార్యకలాపాలు స్వేచ్ఛగా సాగించుకొనే హక్కు గలిగి యుండాలనే ప్రాథమిక ప్రజాతంత్ర న్యాయాన్నిసూచిస్తూ తమకు బలమున్న కేంద్రాలలో కాలరాచివేసి రకరకాల గూండా పద్ధతుల ద్వారా తాలూకాలో తమ పార్టీ అధికారమును నెలకొల్పుజూస్తున్న మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వ చర్యలను అందరూ గర్హించాలని, తాలూకాలో రాజకీయ వాతావరణం కలుషితంగారుండా చూచే దాధ్యత అన్ని రాజకీయపార్టీలు, పక్షాలు వహించాలనికోరుతున్నాము. ప్రభుత్వం ముఖ్యంగా పోలీసు దిపార్టుమెంటు ఇకనైనా కదలి గణపేశ్వరం హరిజనులకు శక్తివంతమైన రక్షణ కలుగజేస్తారని ఆశిస్తున్నాము. ముఖ్యంగా జిల్లా పోలీసు అధికారులు పరిస్థితులను అదుపులోనికితెచ్చి యీ సంవత్సరకాలం పలుసార్లు లూటీలు, ఆస్తుల అపహరణ, స్త్రీల అవమానాలు, హత్యాప్రయత్నాలను గురైన గణపేశ్వరం హరిజన దాడితులకు రక్షణ కలుగజేస్తారని యమద్రాంతులైన ఆ ప్రాంత ప్రజానీకంలో ఆత్మవిశ్వాసం కలిగించవలసిన దాధ్యత వారిమీద వున్నదని గుర్తించవలసినదిగా కోరుచున్నాము.

జౌళి కార్మికుల కరువుభత్యంలో కోత

అహ్మదాబాద్ మిల్లు యజమానుల సంఘ నిర్ణయం

అహ్మదాబాద్, అక్టోబర్ 3

తమ పరిశ్రమ ఆర్థికంగా గడ్డు పరిస్థితిలోవుందని సాకుచూపుతూ, కార్మికుల కరువుభత్యంలో కోతపెట్టాలని అహ్మదాబాద్ జౌళి మిల్లుల యజమానులు తలపెట్టారు

జౌళి కార్మికుల కరువుభత్యం అవాస్తవమని తాము యికమీదట అమలు జరపబోవడం లేదని మిల్లు యజమానుల సంస్థ నేడు తీర్మానించింది.

ధరల పెరుగుదలకు మూటికి నూరు వంతుల చొప్పున కరువుభత్యం యివ్వాలని సుప్రీమ్ కోర్టు యిచ్చిన తీర్పు మేరకు అమలు జరుగుతున్న పరిహారం శాతం తగ్గించబడాలని వారు కోరుతున్నారు.

అహ్మదాబాద్ నగరంలో ఒకలక్ష మంది వరకు జౌళి పరిశ్రమలో పనిచేసే కార్మికులున్నారు. రాష్ట్రంలోని యితర ప్రాంతాల్లో మరో 75 వేల మంది వరకు వీరున్నారు. వారందరికీ ప్రస్తుతం సుప్రీమ్‌కోర్టు యిచ్చిన పై తీర్పు వర్తిస్తూ వుంది.

అహమ్మదాబాద్‌లో ఒక జౌళిమిల్లు మూత

1400 మందికి నిరుద్యోగం

అహమ్మదాబాద్, అక్టోబరు 2

ఉత్పత్తిఖర్చు పెరిగిందనీ, ఆర్థిక పరిస్థితులుబాగాలేవని, నిల్వలు పెరిగిపోతున్నాయనే సాకులతో, జౌళి మిల్లుల యజమానులు తమ మిల్లులనుమూసివేసి, వేలాది కార్మికులను నిరుద్యోగులుగా చేసే దుష్ట యత్నాలకు పాల్పడుతున్నారు.

ఈ ప్రయత్నాలలోభాగంగానే, అహమ్మదాబాద్‌లోని అనంత్‌జౌళి మిల్లును నేడు మూసివేశారు. మిల్లును మూసివేస్తామంటూ ఆగస్టు 30 న రెండు నెలల ముందుగా నోటీసు ఇచ్చారు.

ఈ మిల్లును మూసివేసిన ఫలితంగా 1400 మంది నిరుద్యోగులయ్యారు.

మిల్లుమూతపడినందువల్ల డిమాండ్ చేస్తూ 200 మందికి పైగా కార్మికులు మిల్లు ఆవరణలో బైఠాయించారు. అవసరమైతే మిల్లు నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

నిల్వలు పెరిగి పోయినందున, ఆర్థిక పరిస్థితులు ఆధ్వాన్నంగా వున్నందుకుమిల్లును మూసివేస్తున్నామని మేనేజిమెంటు ప్రకటించింది.

మిల్లుఆర్థికపరిస్థితులను పరిశీలించేందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించింది. ఆ సంఘ నివేదిక కోసం రాష్ట్రప్రభుత్వం వేచియున్నది.

మార్కాపురం కళాశాలకు ప్రభుత్వానుమతి

మార్కాపురం, అక్టోబరు 4

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అర్బన్, సైన్సు అండ్ కామర్సు కళాశాల మార్కాపురం పేరుతో కమిటీ కళాశాలను 1967-68 సంవత్సర మునుండి ప్రారంభించుటకు ఆంధ్ర ప్రభుత్వం వారు కళాశాల కమిటీ వారికి అనుమతిచ్చారు.

'మనిలా సమావేశం కపటనాటకం'

ఉత్తర వియత్నాం వ్యాఖ్య

హాంకాంగ్, అక్టోబరు 3

పిలిప్పైన్స్ అధ్యక్షుడు మార్కోస్ వియత్నాం సమస్యపై ఏర్పాటు చేసిన ఆసియా దేశాల సమావేశం కపటనాటకమని ఉత్తర వియత్నాం వ్యాఖ్యానించింది.

"మార్కోస్ ఏర్పాటుచేసింది శాంతిసమావేశంకాదు. యుద్ధ సమావేశం. ఇది అమెరికా యుద్ధ విధానానికి వత్రప్రసాదం లాంటిది" అని ఉత్తర వియత్నాం ఖండించింది.

దేశభక్తుని జీవిత చరిత్ర

శత జయంతి సభలో గ్రంథావిష్కరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 3

శ్రీ మాదల వీరభద్రరావు రచించిన 'దేశభక్తుని జీవిత చరిత్ర' అనే గ్రంథాన్ని నిన్న రవీంద్ర భారతిలో జరిగిన ఉత్సవ సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆవిష్కరించారు. దేశభక్త కొండా వెంకటప్పయ్య శత జయంతి ఉత్సవాలు నిన్న యిక్కడ ప్రారంభమైనవి.

శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు సంకలనంచేసిన స్మారక సంచికను డాక్టర్ ఎ. ఎస్. చలపతిరావుగారు ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పి. హెచ్. ఇంజినీరింగ్ శాఖ

చిట్ టెండరు నోటీసు

ఏలూరు డ్రైనేజి పథకం క్రింద దిగువ పనుల నిమిత్తం ఎల్. ఎస్. (కె 1) కంట్రాక్టుపై నమోదు అయిన కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుతున్నవి. 1966 అక్టోబరు 25 వ తేదీ సాయంత్రం 3.30 గంటలకు ముందుగా సూపరింటెండింగ్ ఇంజినీరు (పి. హెచ్) విశాఖపట్నం-3 కు అందునట్లుగా టెండర్లను పంపాలి. అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షంలో టెండర్లను తెరుస్తారు.

పనిపేరు	షెడ్యూలు ధర	ఇ. ఎం. డి.	టెండరు షెడ్యూలుకై దరఖాస్తులు అందాల్సిన ఆఖరు తేది.
ఏలూరు డ్రైనేజి పథకం స్ట్రీట్ పెంటు పనులు.	రు. 40.00	రు. 4,220.00	17—10—66
1. ఇన్‌లెట్ చానెల్ మరియు పెంట్యూరి ఫ్లూమ్.			
2. గ్రిట్ చాంబర్.			
3. ప్రాథమిక కాలి పయర్.			
4. స్లడ్జ్ డైజెస్టర్‌ల, నిర్మాణం.			

టెండరుదార్లు రు. 40.00 ల మొత్తాన్ని ఏదేని ట్రజరీలోగానీ, సబ్ ట్రజరీలోగానీ "ఎ. డబ్ల్యు. II ఒ. ఆర్. కె కెడిటెడ్" టూ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (పి.హెచ్) కాకినాడ" అనే పద్దుకో జమచేసి టెండరు నోటీసు, షెడ్యూల్సు, స్పెసిఫికేషనుల వగైరాలకై పంపే దరఖాస్తుతో చలానాను జతచేసి సూపరింటెండింగ్ ఇంజినీర్ (పి. హెచ్) విశాఖపట్నం-3. కు పంపాలి.

(సం) కుంపట్ల వేంకటేశ్వరరావు,
సూపరింటెండింగ్ ఇంజినీర్ (పి. హెచ్) ఐ/సి.
విశాఖపట్నం.

Important Document Now Available

23rd Congress of the CPSU

pp 440 Rs.0-85

Containing :

1. Report of the Central Committee of the CPSU to the 23rd congress of the CPSU Delivered by L. Brezhnev.
2. L. Brezhnev's Concluding Speech
3. Report on the Directives forth Five-Year Economic Development Plan of the USSR for 1966-1970 Delivered by A. Kosygin.
4. A. Kosygin's Concluding Remarks
5. Resolution of the 23rd congress of the CPSU on the report of the Central Committee of the CPSU
6. Resolution of the 23rd congress on the "Directives of the 23rd congress of the CPSU for the Five-Year Economic Development Plan of the USSR for 1966-1970."
7. Resolution of the 23rd congress on Partial changes in the CPSU Rules.
8. Statement of 23rd congress concerning US Aggression in Vietnam and others.

Postage extra: Book your order with:

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre : : Vijayawada - 2

VISALAANDHRA BOOK HOUSE,
Sulten Bazar, Hyderabad.

ADMARK

తాష్కెంట్ ప్రకటన అమలు జరిగితేనే భారత-పాక్ సంబంధాలు మెరుగవుతాయి

న్యూయార్క్‌లో శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

బనారస్, అక్టోబరు 3

కాశ్మీర్‌పై 'చర్చలనీ "సంప్రతింపులు"నీ పాకిస్తాన్ మాటలతోగారడీచేయకుండా, అన్నిటికీ ముందు కాశ్మీర్ సమస్య తేల్చాలని పట్టుబట్టకుండా తాష్కెంట్ ప్రకటనలను అమలు జరపడమొక్కటే భారత - పాకిస్తాన్ సంబంధాలను మెరుగుపరచడానికి మార్గమని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

బనారస్ పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తూ అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఆయన ఇలా అన్నారు:

"కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తే తప్ప పరిస్థితి మెరుగుపడదని చెప్పటం తాష్కెంట్ ప్రకటనకు వ్యతిరేకం.

తాష్కెంట్ ఒప్పందం ఏ సరళిలో జరిగిందో అ సరళిలోనే దాన్ని అమలు జరపడానికి మనం అంగీకరించి, సమస్యలను ఒక బొకటే పరిష్కరించుకోవాలి."

వియత్నాంపై మనిలా సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆ సమావేశంవియత్నాం సమస్యను పరిష్కరించలేదు కాబట్టి అందులో పాల్గొనడానికి భారతదేశం నిరాకరించింది అని శ్రీ సింగ్ అన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులు మొదట ఆగితేకాని, సమస్య సమరాంగణం నుండి సంప్రతింపుల గదిలోనికి తీసుకరాలేమన్నారు.

"వియత్నాంపై విమానదాడులు ఆగితే అది నిర్దిష్టమైన ఫలితాలను దాటిస్తుందనే హామీలేదని అమెరికా అంటున్నదని భారత దేశానికి తెలుసు. కాని, విమాన దాడులవల్ల మేలు వచ్చే ఫలితాలేమీలేవనే విషయాన్ని అందరూ అంగీకరించారనేదికూడా నిజం." అన్నారు శ్రీ స్వరణ్‌సింగ్.

ఈ విషయంలో భారతదేశం తదితర దేశాలు చేసిన ప్రయత్నాలు ఇంతవరకు ఫలించనందుకు శ్రీ స్వరణ్‌సింగ్ విచారం వ్యక్తంచేశారు. అయితే యుద్ధాన్ని ఆపివేయగల సరళమైన ప్రసంధిప్రాయాన్ని బనారస్ లోని రాజకీయవేత్తలు సృష్టించగలరనే ఆశాభావం వ్యక్తంచేసారు.

స్వరణ్‌సింగ్ ఇంకా ఇలా చెప్పారు:

"వియత్నాం సమస్య మూలంగా నిరాయుధీకరణలో పురోగమనంలేదు. ఇది నిరాశ కలిగిస్తున్నది. భారతదేశం అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు విన